ప్రజాశక్తి

శుక్రవారం 18 నవంబర్ 2022 8 పేజీలు





ప్రకాశం

బాపట్ల



మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. వెంకటేశ్వరరావు

బిజెపి మోసకారితనం బట్టబయలైంది

సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటేశ్వరరావు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన మోడీ ఎలాంటి పథకాలూ ప్రకటించకపోవటంతో బిజెపి మోసకారితనం మరోసారి బట్ట బయలైందని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వై. వెంకటేశ్వరావు విమర్శించారు. స్థానిక సుందరయ్య భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వై. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మొన్న మోడీ ఆంధ్ర రాష్ట్రానికి విచ్చేసిన సందర్భంగా ప్రతిష్టాత్మకమైన విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ వ్యతిరేక పోరాటాన్ని నీరుగార్చడానికి ఒకవైపు నిర్బంధం, మరోవైపు రోడ్లు, భవనాలు, వంతెన లకు ప్రారంభోత్సవాలు చేయడం మినహా రాష్ట్రాభివద్ధికి ఎలాంటి పథకాలు ప్రకటించలేదన్నారు. ప్రత్యేకహోదా, విభజన హామీల ప్రస్తావనే లేదన్నారు. ఇజరుగుతున్నా వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు అనుసరిస్తున్న వైఖరితో రాష్ట్ర ప్రయో జనాలకు, అభివద్ధికి తీవ్ర విఘాతం కలిగిస్తుందన్నారు.

శాసన మండలి ఎన్నికల్లో అక్రమాలు

రానున్న శాసనమండలి ఎన్నికల్లో ఓట్ల నమోదులో అధికార వైసిపి ప్రభుత్వ యంత్రాంగాన్ని దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నదని ఆయన విమర్శించారు. నకిలీ ఓట్లు చేర్చినట్లు అనేక

▶ 2లో

60 ఏళ్లు నిండిన వారి

పోస్టులు అమ్మేశారా..?

- ఆప్కాస్‌లో చేర్చేందుకు 16మంది జాబితాను కలెక్టర్‌కు పంపిన అధికారులు
- తొలగించిన వారి కుటుంబ సభ్యులను పక్కన పెట్టి డబ్బులు ఇచ్చిన వారి పేర్లతో జాబితా
- జాబితా తయారీలో చక్రం తిప్పింది ఎవరు..?



ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

రాష్ట్ర ప్రభుత్వం 2020లో ఆప్కాస్ వ్యవస్థను తీసుకొచ్చింది. అప్పటి వరకూ ఒంగోలు కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు ఈ వ్యవస్థ పరిధిలోకి వెళ్లారు. 60 సంవత్సరాలు నిండిన వారు పనిచేసేందుకు అనర్హులని ఆప్కాస్‌లో నిబంధన పెట్టారు. దీంతో ఆధార్ కార్డులో 60 ఏళ్లు నిండిన వారిని అర్ధాంతరంగా తొలగించారు. 2020- 2022 మధ్య కాలంలో పారిశుధ్య విభాగంలో 13 మంది, ఇంజినీరింగ్ విభాగంలో ముగ్గురు కార్మికులు కలిపి మొత్తం 16 మంది కార్మికులను 60 ఏళ్లు నిండాయని విధుల నుంచి తొలగించారు. 2022 ఆరంభంలో ప్రభుత్వ ఉద్యోగులు, ఆప్కాస్ ఉద్యోగులకు ప్రభుత్వం రెండేళ్లు ఉద్యోగ కాలాన్ని పొడగించింది. దీంతో అప్పటి నుంచి ఎవర్ని విధుల నుంచి తొలగించలేదు. 2020-22 మధ్యకాలంలో తొలగించిన కార్మికులకు ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా రిటైర్‌మెంట్ బెనిఫిట్‌గా ఇవ్వ లేదు. కార్పొరేషన్‌ను నమ్ముకొని వీధులను చిమ్మి, కాలువలో పూడికలు తీసి పొట్టపోసుకున్న కార్మికులను అర్ధాంతరంగా బజారులో పడేసింది. దీంతో తొలగించబడిన కార్మికులు వారి స్థానంలో కనీసం తమ కుటుంబ సభ్యులకైనా అవకాశం కల్పించాలని విన్నవించుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ఆప్కాస్‌లో ఏర్పడిన ఖాళీలపై పలువురు వైసిపి నాయకులు కన్నేసినట్లు తెలిసింది. 2020-22 మధ్యకాలం రెండేళ్లలో ఏర్పడిన ఖాళీలను భర్తీ చేసుకునేందుకు కార్పొరేషన్ కార్యాలయం కేంద్రంగా ఓ జాబితాను తయారు చేసినట్లు సమాచారం. ఈ జాబితాను ఆప్కాస్‌కు జిల్లా స్థాయిలో చైర్మన్‌గా ఉన్న కలెక్టర్‌కు పంపినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. కలెక్టర్ ఆమోదం తరువాత జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదంతో ఆ పోస్టులు భర్తీ చేసి ఆప్కాస్‌లో నమోదు చేస్తారు. 30,40ఏళ్ల పాటు సేవలందించి, ఎలాంటి రిటైట్‌మెంట్ బెని ఫిట్స్ లేకుండా విధుల నుంచి నెట్టేసిన కార్మికుల కటుంబ సభ్యులను కాదని వారి స్థానంలో బయట వ్యక్తులకు జాబితాలో అవకాశం కల్పించారని తెలిసింది. ఒక్కో పోస్టుకు రూ.2లక్షల నుంచి రూ.3 లక్షల వరకు వసూలు చేశారని చర్చ జరుగుతోంది. ఈ జాబితాను తయారు చేసింది కార్పొరేషన్‌లోని అధికారులా..? లేక వైసిపి నేతలా..? అనే చర్చ పెద్ద ఎత్తున జరుగుతోంది. డబ్బులు వసూళ్ల ప్రక్రియ వెనుక ఉన్న సూత్రదారులు ఎవరనే విషయంపై అధికార పార్టీకి చెందిన పలువురు కార్పొరేటర్లు ఆరాతీస్తున్నారు.

భూముల రీసర్వేతో ..

బినామీల గుండెల్లో గుబులు

- అసైన్డ్ భూముల సాగుదారులకు నోటీసులు



డ్రోన్ సర్వేను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

జగనన్న శాశ్వత హక్కు, భూరక్ష కార్యక్రమం భాగంగా చేపట్టిన భూ రీసర్వే బినామీల గుండెల్లో గుబులు రేపుతుంది. ఇంటి కోసం, కొద్ది పాటి సేద్యం కోసం అసైన్డ్ భూములు కొన్న బడుగు జీవులు కూడా ఆందోళన చెందుతున్నారు. ఈ పాటికే భూ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని కొందరు భూయజమానులకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీంతో వారిలో కలవరం పుడుతోంది. జిల్లాలో మొదటి విడతగా చేపట్టిన భూ సర్వేలో భాగంగా ఇప్పటి వరకూ 24 గ్రామాల్లో సమగ్ర డ్రోన్ సర్వే పూర్తి అయింది. సర్వే అనంతరం ఆయా గ్రామాల్లో మెట్ట, మాగాణి, ప్రభుత్వ భూముల వివరాలు సమగ్రంగా అందుబాటులోకి వచ్చాయి. ఇందులో అసైన్డ్ భూముల విషయంలో ప్రస్తుతం యజమానులుగా ఉన్న వారికి, బినామీలకు రెవెన్యూ అధికారులు నోటీసులు ఇస్తున్నారు.ఇందులో భాగంగా చీరాల నియోజకవర్గ పరిధిలోని పందిళ్ళపల్లి గ్రామంలో కూడా డ్రోన్ సర్వే పూర్తి అయిన నేపథ్యంలో ఇక్కడ దాదాపు 400 మందికి నోటీసులు ఇవ్వడం స్థానికంగా కలకలం రేపింది. దాదాపు పది వేల మంది జనాభా ఉన్న పందిళ్ళపల్లి గ్రామంలో సుమారు 2 వేల ఎకరాలకు పైగా భూములు ఉన్నాయి. అందులో 800 ఎకరాల వరకూ అసైన్డ్ భూమి ఉన్నట్లు వెల్లడయింది. 10 సెంట్ల నుంచి ఎకరం పైగా ఉన్న దాదాపు 400 మంది రైతులకు వేటపాలెం తహశీల్దారు నోటీసులు ఇచ్చారు. భూ సర్వే గురించి రైతులకు, భూ యజమానులకు సరైన అవగాహన లేదు. ఈంతో తాము కొనుగోలు చేసుకున్న భూములు దక్కవనే ఆందోళనలో ఉన్నారు. పందిళ్లపల్లి గ్రామంలో బినామి పేర్లతో ఎకరాల కొద్ది భూములు ఉన్నట్లు వెల్లడవుతుంది. రైతులకు నోటీసులు ఇచ్చిన రెవెన్యూ అధికారులు భూ సర్వే గురించి రైతులకు అవగాహన కల్పించడం, దాని గురించి వివరించకపోవడంతో ఏమి జరుగుతుందో వారు ఆందోళన చెందుతున్నారు.1977 అసైన్మెంట్ భూముల బదిలీ నిషేధం క్రింద సెక్షన్ 3లోని సబ్‌సెక్షన్ భభభూ(2)ను రైతులు ఉల్లంఘించినట్లు

▶ 2లో

బిజెపి మోసకారితనం బట్టబయలైంది

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు బట్టబయలయ్యాయని ప్రతి జిల్లాకు ఓ ప్రత్యేక ఐఎఎస్ అధికారిని నియమించి ఓట్లను స్క్రూటినీ చేయించాలని ఎన్నికల సంఘాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసిందని తెలిపారు. డిఇఒల అక్రమ బదిలీలను నిలిపివేయాలన్నారు.

బలవంతపు భూసేకరణ ఆపాలి

అభివృద్ధి పేరుతో రైతుల నుంచి బలవంతపు భూసేకరణ జరుగుతోందని వెంకటేశ్వరరావు తెలిపారు. హైవేలు, పైప్‌లైన్లు, విద్యుత్ లైన్లు, రైల్వే లైన్ల కోసం బలవంతంగా భూములు సేకరిస్తున్నారని 2013 భూసేకరణ చట్టాననుసరించి నష్టపరిహారం చెల్లించాలన్నారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సమీక్షలు, ప్రకటనలు తప్ప ఆచరణలో ఎలాంటి చర్యలూ తీసుకోవడం లేదన్నారు.

కార్మికులకు కనీస వేతనాల చట్టం

వివిధ షెడ్యూలు రంగాలలో పనిచేస్తున్న అసంఘటిత రంగ కార్మికులకు పెరుగుతున్న ధరలకనుగుణంగా కనీస వేతనాలను సవరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరిస్తోందని వెంకటేశ్వరావు తెలిపారు. కేంద్రం ప్రతిపాదించిన లేబర్ కోడ్‌లకు అందరికన్నా ముందే రూల్స్ తయారు చేసి అమలు జరిపేందుకు పూనుకుందన్నారు. వైసిపి ట్రూఅప్ ఛార్జీల పేరుతో విద్యుత్ బిల్లులు షాక్ కొడుతున్నాయని తెలిపారు. ఇసుక రేట్లు అమాంతం పెరిగాయన్నారు. చెత్త పన్ను బలవంతంగా వసూలు చేస్తున్నారని, ప్రజా పంపిణీ ద్వారా బియ్యం తప్ప మరే సరుకులూ ఇవ్వడం లేదన్నారు. మహిళలు, దళితులపై రాష్ట్రంలో దాడులు పెరగడం పట్ల సిపిఎం ఆందోళన వ్యక్తం చేస్తున్నదని తెలిపారు. ప్రజలపై రాష్ట్ర ప్రభుత్వం మోపుతున్న భారాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు, ఆందోళనలను మరింత ఉధృతంగా సాగించాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య, జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జివి కొండారెడ్డి, ఎస్‌కె మాబు, కంకణాల ఆంజనేయులు చీకటి శ్రీనివాసరావు ఎం.రమేష్, వి.ఆంజనేయులు, డి సోమయ్య, ఊసా వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గడపగడపకూ..

ప్రజాశక్తి-వేటపాలెం

సమస్యలు తీర్చేందుకు గ్రామగ్రామాన యావత్తు అధికార యంత్రాంగాన్ని ప్రజల ముంగిటకు తెచ్చిన ఘనత జగన్‌దని చీరాల నియోజవర్గ వైసిపి ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ అన్నారు. వేటపాలెంలోని సచివాలయం-1 పరిధిలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మూడోరోజు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజా సంక్షేమ కరపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, ఎంపిడిఓ ఎంవిఎస్ శర్మ, ఏపిఎం బూదాటి శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ హరిబాబు, వేటపాలెం వైసిపి నాయకులు అందే కృష్ణ, జిడుగు మస్తాను, షకిల్, షమీమ్, మున్నంగి అరుణ్ కుమార్, మాజీ సర్పంచ్, పృధ్వీ, చంద్ర మోహన్, ఖాదర్, మ్యాచెస్, అందే రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

ఒసి రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకం

ప్రజాశక్తి-చీరాల

అగ్ర వర్ణాలకు చెందిన వారికి 10 శాతం రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకమని బలహీన వర్గాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు గోసాల ఆశీర్వాదం అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ భవన్లో సమాఖ్య జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అగ్ర కులాలకు పెంచిన రిజర్వేషన్ రద్దు చేయాలని రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ ఇలాగే కేంద్ర ప్రభుత్వం దళితులపై వ్యవహరిస్తున్న శైలి ఎంతమాత్రం సరికాదన్నారు. రిజర్వేషన్ పెంపును నిరసిస్తూ పోరాటాలు ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. క్షేత్ర స్థాయిలో జన సమీకరణతో నిరసనలు చేపట్టేందుకు సన్నద్ధం కావాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఎన్ బాబురావు, జనసేన నాయకులు గూడూరు జవరామకృష్ణ, ఎంఆర్‌పిఎస్ నాయకులు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య, ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు మోహన్ కుమారధర్మ, కమలాకర్, లక్ష్మీ ప్రసాద్, గుమ్మడి ఏసురత్నం, లింగంపల్లి జయరాజు, శవనం సామ్యేల్ తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ స్టేడియాలను కాపాడాలి: డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-చీరాల



తహశీల్దారు ప్రభాకర్‌రావుకు వినతిపత్రం అందజేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడం సమంజసం కాదని, ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య చీరాల డివిజన్ అధ్యక్షులు గంగిరి ఏసుబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఏసుబాబు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రైవేట్ కాంట్రాక్టర్లకు లీజు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) నిర్ణయం తీసుకుని, దీనికి సంబంధించిన టెండర్లు వేసేందుకు కూడా అధికారులు ఆదేశాలు జారీ చేశారని పేర్కొన్నారు. స్టేడియాలను ప్రైవేట్‌పరం చేయడమంటే పేద మధ్యతరగతి విద్యార్థులు, యువజనులను ఆటలకు దూరం చేయడమే అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ స్టేడియాలను లీజుకిచ్చే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని డివైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

రావి రామనాథం బాబు

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

దేశ చరిత్రలో ఏ ప్రభుత్వం అమలు చేయలేనన్ని సంక్షేమ, అభివృద్ధి పథకాలు పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అమలు చేస్తున్నారని పర్చూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు అన్నారు. మండల పరిధిలోని ద్రోణాదుల గ్రామంలో గడప గడపకూ మన ప్రభుత్వం 151వ రోజు కార్యక్రమన్ని గురువారం రాత్రి నిర్వహించారు. గ్రామంలోని కాపు వీధి, ఎస్సీ కాలనీలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం ద్వారా జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రామనాథంబాబు మాట్లాడుతూ ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా పథకాలు రూపొందించారని, పథకాల అమలులో పూర్తి స్థాయిలో పారదర్శకత పాటిస్తున్నారని అన్నారు. 8 వేలు జనాభా కలిగిన ద్రోణాదుల గ్రామంలో సిసి రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించామని, అన్ని వర్గాలకు ఇళ్ల స్థలాలు గృహనిర్మాణాలు చేపట్టామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామా సర్పంచ్ వంకాయలపాటి భాగ్యారావు, ఎంపిడిఓ గరికపూడి నితిన్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మి, వైసిపి నాయకులు పఠాన్ కాలేషావలి, గర్నెపూడి రవిచంద్, గడ్డం మస్తాన్‌వలి స్థానిక నాయకులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేతో..

బినామీల గుండెల్లో గుబులు

(మొదటి పేజీ తరువాయి)

నోటీసులో పేర్కొన్నారు.15 రోజుల్లో ఆయా భూములపై రైతులకు ఏలాంటి హక్కు పత్రాలు ఉన్నాయో తెలియపర్చాలని, లేకుంటే ఆ భూములను స్వాధీనం చేసు కొంటామని నోటీసుల్లో పేర్కొన్నారు. దీంతో నోటీసులు అందుకున్న వారు రెవెన్యూ కార్యాలయం వద్దకు క్యూ కడుతున్నారు. బినామీ పేర్లతో భూములు పొందిన వారు, కొన్నవారు ఈ సమస్య నుంచి గట్టెక్కే మార్గాల గురించి అన్వేషిస్తున్నారు.

కొనసాగుతున్న భూ సర్వే

వందేళ్ల తరువాత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రాష్ట్ర ప్రభుత్వం భూ సర్వేకు సన్నద్ధమైంది. ఈ సర్వే ద్వారా పొలం గట్ల వద్ద రైతుల మధ్య జరిగే వివాదాలు తొలగిపోతాయని, భూ హద్దు, దస్తావేజ్ సమస్యలు తొలగుతాయని, గ్రామాల్లో పొలాల మధ్య జరిగిన కబ్జాలు, వివాదాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని చెబుతున్నారు. భూ సర్వే అనంతరం సంబంధిత భూమి యజమానికి క్యూ ఆర్ కోడ్‌తో పాస్‌బుక్ ఇస్తారని అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూహక్కు - భూరక్ష పథకం పేరుతో డ్రోన్ ల ద్వారా ఏరియల్ ఫ్యూ మ్యాపింగ్ చేపట్టారు. బాపట్ల జిల్లాలో మొదటి విడతలో 30 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు కింద భూ సర్వే చేపట్టాలని నిర్ణయించారు. శాటిలైట్ ఆధారిత డ్రోన్ భూ సర్వే కోసం ప్రకాశం, బాపట్ల జిల్లాల్లో ప్రతి 35 కిలోమీటర్లకు ఒక బేస్ స్టేషన్ పాయింట్ ఏర్పాటు చేశారు. శాటిలైట్ ఆధారిత డ్రోన్ సర్వేలో తలెత్తుతున్న సాంకేతిక సమస్యల వల్ల జాప్యం జరుగుతోంది. సర్వేకు ముందు గ్రామ హద్దులను ఖచ్చితంగా నిర్ణయించక పోవడం, రెవెన్యూ యంత్రాంగం అలసత్వం ఇలా పలు రకాల కారణాలతో రీ సర్వేలో జాప్యం చోటు చేసుకుంది.

జిల్లాలో 80 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి

బాపట్ల జిల్లాలో 277 రెవెన్యూ గ్రామాలు ఉండగా అందులో 80 గ్రామాల్లో డ్రోన్ ద్వారా భూ సర్వే పూర్తయినట్లు జిల్లా సర్వే, భూ రికార్డుల సహాయ సంచాలకులు కె మురళీ కృష్ణ తెలిపారు. ఇందులో 33 గ్రామాలకు సంబంధించి డ్రోన్‌తో తీసిన చిత్రాల ప్రింట్లు ఇచ్చినట్లు తెలిపారు. వీటిలో 24 గ్రామాల్లో సర్వే, రెవెన్యూ సిబ్బంది సదరు డ్రోన్ చిత్రాల ప్రింట్‌లతో రైతును కలసి భూ సర్వే పనులు పూర్తి చేసి నెంబరు 13 నోటీఫికేషన్ ఇచ్చినట్లు తెలిపారు. మరో ఆరు గ్రామాల్లో ఈనెలాఖరుకు సర్వే పూర్తి చేసి 13 నోటిఫికేషన్ ఇస్తామని తెలిపారు. జిల్లాలోని 24 గ్రామాలలోని రైతులకు ప్రభుత్వ నిర్ణయం మేరకు త్వరలోనే క్యూఆర్ కోడ్‌తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు.

'గడపగడపకూ'లో వినతుల స్వీకరణ

ప్రజాశక్తి-చెరుకుపల్లి

సమస్యల పరిష్కారానికి గడపగడపకూ మన ప్రభుత్వం ద్వారా వీలు కలుగుతుందని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు అన్నారు. ఆరుంబాక గ్రామపంచాయతీ పరిధిలోని ఆరుంబాక హరిజనవాడ, కామినేనివారిపాలెం గ్రామాలలో మూడోరోజు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు గ్రామంలో పర్యటించి ప్రతి ఒక్కరికీ అందుతున్న సంక్షేమ ఫలాలు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు వెంటనే తగినన్ని నిధులు కేటాయిస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మత్తి దివాకర రత్నప్రసాద్, జడ్పిటిసి మర్రివాడ వెంకట పావని, గ్రామ సర్పంచ్ కామినేని కోటేశ్వరరావు ఎంపిటిసి సభ్యులు రావూరి సునీత, కౌతరపు గణేశ్వర శ్రీనివాస్, చెన్ను కోటేశ్వరరావు, బండారు రామారావు, కర్ర ప్రతాప్ పాల్గొన్నారు.

నగరం : ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండల పరిధిలోని కొలగనివారిపాలెంలో గురువారం రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ పాల్గొన్నారు. ఆ గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారికి అందుతున్న సంక్షేమ పథకాలను ఆయన తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామంలో ఎటువంటి సమస్య ఉన్నా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అర్హత ప్రామాణికంగా తీసుకుని పేదలందరికీ జగనన్న ప్రవేశపెట్టిన పథకాలు అందాలని సూచించారు. నాడు నేడు పథకం ద్వారా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి దేశంలోని ఏ ప్రభుత్వమూ చేపట్ట లేదని అన్నారు. దేశంలోనే ఆదర్శంగా ఆంధ్ర రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నగరం మండల పరిషత్ అధ్యక్షుడు చింతల శ్రీకృష్ణయ్య స్థానిక తహశీల్దారు ఎం శ్రీనివాసరావు, ఎంపీడీవో రాధా రమణ, జడ్పిటిసి నాగమణి, నాయకులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : బలరాం

ప్రజాశక్తి-చీరాల

చీరాల నియోజకవర్గ అభివృద్ధికి మండల అధికారులు అందరూ సమిష్టిగా కృషిచేసి ప్రభుత్వానికి మంచిపేరు తీసుకురావాలని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి కోరారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో చీరాల, వేటపాలెం రెండు మండలాల అధికారులతో నియోజకవర్గ సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులపై ఆయన సమీక్షించారు. జగనన్న కాలనీలు, సిసి రోడ్ల నిర్మాణాలు, పలు అంశాల గురించి చర్చించారు. నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ సరోజిని, మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబు, మున్సిపల్ కమిషనర్ ఐసయ్య, చీరాల తహశీల్దారు ప్రభాకర రావు, వేటపాలెం మండల తహశీల్దారు సంధ్య, వేటపాలెం ఎంపిడిఓ శర్మ, చీరాల ఎంపిడిఓ నేతాజీ, ఎలక్ట్రికల్ డి ఈ సూర్యప్రకాష్‌రావు, పంచాయతీరాజ్ డిఇ శేషయ్య, జలవనరుల శాఖ ఇఇ మురళీకృష్ణ, డిఇఇలు మల్లిఖార్జునరావు, సుబ్బారావు, ఆర్‌డబ్ల్యూఎస్ సతీష్, మెప్మా పీడి రవి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసులు ప్రజలకు సహకరించాలి: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

పోలీస్ ప్రజలకు రక్షణగా ఉంటూ అన్ని వేళల్లో సహకారం అందించాలని బాపట్ల జిల్లా ఎస్‌పి వకుల్ జిందాల్ అన్నారు. వార్షిక తనిఖీలో భాగంగా బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌ను గురువారం ఆయన పరిశీలించారు. గ్రామ స్థాయిలో చిన్న చిన్న నేరాలు జరిగి వాటి వలన తీవ్ర నేరాలు పరిణమించే అవకాశం ఉన్న కేసుల గురించి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించే వివిధ క్రైమ్ రికార్డులను, సిడి ఫైల్స్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో 216వ నంబర్ రహదారి వెళుతున్నందున గతంలో రోడ్డు ప్రమాదాలు జరిగిన ప్రదేశాలను గుర్తించి సదరు ప్రదేశాలలో పటిష్టమైన చర్యలు తీసుకోవడం వలన మెరుగైన ఫలితాలు వచ్చాయని, రోడ్డు ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాల వలన సంభవించే మరణాల సంఖ్య గణనీయంగా తగ్గాయని తెలిపారు. స్టువర్టుపురం


వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్‌లో అధికారులతో ఎస్‌పి వకుల్ జిందాల్

గ్రామ చుట్టుపక్కల ప్రాంతాల్లో గతంలో నాటు సారా తయారు అధికంగా వుండేదని, నాటుసారా నిర్మూలనపై ప్రత్యేక దృష్టి సారించింది. తీసుకున్న కఠినమైన చర్యల వలన గత 5,6 నెలల నుంచి నాటుసారా తయారీ గణనీయంగా తగ్గించగలిగామన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలకు పాల్పడే వారిపై బైండోవర్ కేసులు నమోదు చేసి, పిడి చట్టం ప్రయోగించడం వలన నాటు సారా తయారీ అదుపులోకి వచ్చిందని, నాటుసారా తయారీనే జీవనాధారంగా జీవిస్తున్న కుటుంబాలకు ప్రత్యామ్నాయ జీవనోపాధి కల్పించాలనే ఉద్దేశంతో జిల్లాలో 68 కుటుంబాలకు దాదాపు 63 లక్షల రూపాయల చెక్కులను అందజేశామని పేర్కొన్నారు. ఆటోలు కొనుగోలుకు, కిరాణా షాప్‌లు ఏర్పాటు చేసుకోవడానికి, పశువులను కొనుగోలు చేసి డైరీ ఫాంలు పెట్టుకోడానికి, ఇతర అవసరాలకు బ్యాంకుల నుంచి రుణాలు మంజూరు చేయించామన్నారు. నాటు సారా తయారీపై నిరంతర నిఘా వుంటుందని తెలిపారు. పోలీస్ సిబ్బంది, అధికారులు, గ్రామ సచివాలయ మహిళా పోలీసుల పనితీరును పరిశీలించి శాఖ పరంగా వారికి వున్న సమస్యలు గురించి అడిగి తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు, బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్‌స్పెక్టర్ ఏ శ్రీనివాస్, బాపట్ల రూరల్ సిఐ జి వేణుగోపాలరెడ్డి, వెదుళ్లపల్లి పోలీస్ స్టేషన్ ఎస్ఐ వి నాగశ్రీను, ఎస్పీ సీసీ హరికృష్ణ, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-రేపల్లె

మండలంలోని గ్రామాల్లో గురువారం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళులర్పించారు. బొమ్మిడి సుధ ముఖ్య అతిథిగా, పర్యవేక్షకురాలిగా పాల్గొన్నారు. విద్యార్థులు ప్రతిరోజూ గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదవడాన్ని అలవాటుగా మార్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ అప్పర్ ప్రైమరీ స్కూల్, ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్, రామకృష్ణ విద్యా నిలయం, పొట్టి శ్రీరాములు స్కూల్, మౌంట్ ఫోర్డ్ స్కూల్, గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపట్నం: జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం నిజాంపట్నం వైఎస్సార్ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ఎన్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిజాంపట్నం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులతో మ్యూజికల్ చైర్స్, రన్నింగ్, పోటీలను నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయురాలు సరళ మాట్లాడారు.

పాఠశాలలను తనిఖీ చేసిన ప్రత్యేక అధికారి

ప్రజాశక్తి-నిజాంపట్నం

ముత్తుపల్లి అంగన్‌వాడీ సెంటర్, సచివాలయం, పాఠశాలలను మండల ప్రత్యేకాధికారి, మత్స్య శాఖ జేడి పి సురేష్, నిజాంపట్నం-3, ఆముదాలపల్లి సచివాలయాలు, అంగన్‌వాడీ సెంటర్లను ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి, గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పిల్లల సర్వతోముఖాభివద్ధికి ఏర్పాటు చేయబడిన సంస్థ అని ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి, అన్నారు. కార్యక్రమంలో సీడీపీఓ అనసూయ, సూపర్ వైజర్ ప్రసూన పాల్గొన్నారు.

పంట దిగుబడికి మితంగా మందులు: ఏడిఏ

ప్రజాశక్తి-పిట్టలవాని పాలెం

రైతులు తమ పంట దిగుబడి పెంచుకోవాలంటే పరిమితికి మించి మందులు వాడకూడదని ఏడిఏ లక్ష్మి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం బాపట్ల జిల్లా స్థాయి మేలైన వ్యవసాయ పద్ధతులు మరియు ధృవీకరణపై క్లస్టర్ స్థాయి రైతులకు సామర్థ్యం పెంపు శిక్షణా కార్యక్రమం రెండో రోజు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ వేప సంబంధిత ఉత్పత్తులతో చీడపీడలను సమర్థవంతంగా నియంత్రించవచ్చని తెలిపారు. మాస్టర్ ట్రైనర్ సుమంత్ ఏపిసిఎన్ఎఫ్ (ఆంధ్ర ప్రదేశ్ కమ్యూనిటీ బేస్డ్ నేచురల్ ఫార్మింగ్), బాపట్ల నుంచి విచ్చేసిన డిస్ట్రిక్ట్ మానేజర్ వాణిశ్రీ, డాట్ సెంటర్ (ఏరువాక), ఒంగోలు నుంచి విచ్చేసిన సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్, బాపట్ల, ఏజీ క్యాంపస్‌లోని పోస్ట్ హార్వెస్ట్ టెక్నాలజీ సెంటర్ సీనియర్ శాస్త్రవేత్త రమేష్, ఏపిసిఓఏ నుంచి విచ్చేసిన ఇవల్యూఏటర్ సారిక మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఇఓ సుదర్శన్, గ్రామ వ్యవసాయ సహాయకులు, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు. మండల వ్యవసాయాధికారి, ఏఓ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

కిసాన్ సభ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-పంగులూరు

ఈ నెల 19 20 తేదీల్లో గుంటూరులోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే, అఖిలభారత కిసాన్ సభ, జాతీయ కమిటీ సమావేశాల్లో, రైతులు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని, బాపట్ల జిల్లా రైతు సంఘం కార్యదర్శి తలపనేని రామారావు కోరారు. ఈ సందర్భంగా వ్యవసాయ రంగ సంక్షోభం, మద్దతు ధరల చట్టం, ప్రభుత్వ విధానం, అనే అంశంపై 29వ తేదీన సదస్సు జరుగుతుందని చెప్పారు. గురువారం సాయంత్రం పంగులూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, దేశ రైతు ఉద్యమంతో పాటు, రాష్ట్రంలో రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం, పోరాటాలు చేయవలసిన అవసరం ఉందని రామారావు అన్నారు. వ్యవసాయ మోటార్లకు మీటర్ల బిగించాలనే బూటకపు విద్యుత్ చట్టాలను ఉపసంహరించాలని, రుణ విముక్తి చట్టాన్ని తీసుకురావాలని, 50 సంవత్సరాల వయసు దాటిన రైతులందరికీ నెలకు 5,000 రూపాయల పెన్షన్ సౌకర్యం కల్పించాలని, ఎరువులు ఇతర క్రిమిసంహారక మందులపై పెంచిన ధరలను తగ్గించాలని, ప్రధాన మంత్రి పంటల ఫసల్ బీమా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టకూడదని రామారావు డిమాండ్ చేశారు. పంటలకు వ్యాపించే వివిధ రకాల వైరస్‌ను అరికట్టాలని కోరారు.

తోటి వారిని ప్రేమించడమే మతాల సారాంశం

ప్రజాశక్తి-వేటపాలెం

సర్వమతాల సారాంశం తోటి వారిని ప్రేమించడం, అన్నార్తులకు సహాయ సహకారాలు అందించడమేనని చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి ఎంఎం కొండయ్య అన్నారు. గురువారం మండల పరిధిలోని దేశాయిపేట పంచాయతీ రామానగర్‌లో మాబు సుభాని గంధమహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కొండయ్య హాజరయ్యారు. అనంతరం జెండా ఊరేగింపు కార్యక్రమంలో జెండా ముస్లిం సోదరులతో మమేకమై పాల్గొన్నారు. ముందుగా ముస్లిమ్ యువత కొండయ్యకు ఎదురెళ్లి స్వాగతించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో ఉన్న పలు రకాల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

నిరక్షరాస్యత నిర్మూలనకు కృషి

ప్రజాశక్తి-రేపల్లె: బాలల్లో నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు కృషి చేస్తున్నట్లు చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. రేపల్లె మండలం చోడాయపాలెం, పోటుమేరక, పెనుముడి, గ్రామ సచివాలయంలో స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ, జిల్లా బాలల పర్యవేక్షణ విభాగం బాపట్ల వారి ఆధ్వర్యంలో గురువారం చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ - క్రాఫ్ సమన్వయంతో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లూరిపాలెం సర్పంచ్ గోరికపూడి నాంచారమ్మ హాజరై మాట్లాడారు. చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ -క్రాఫ్ బాలల కోసం పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో విజయేందరరావు పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, అంగన్‌వాడీ టీచర్స్, గ్రామ పెద్దలు, మహిళలు, పిల్లలు, క్రాఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల అమలుపై సమీక్ష

ప్రజాశక్తి-నిజాంపట్నం


సమీక్షా సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం ఎంపీపీ మోపిదేవి విజయనిర్మల వెంకట హరనాథ్ బాబు అధ్యక్షతన ఉపాధి హామీ పథకం పనులు అమలు తీరుపై ఉపాధి హామీ పనులు సిబ్బంది టీఏలకు సమీక్షా సమావేశం నిర్వహించారు. జరిగిన, జరుగుతున్న పనులను విచారణ చేసి నివేదికలు పరిశీలించారు. ఈ పథకం ప్రతి పేదవాడి ఇంటికి చేర్చాల్సిన బాధ్యత మనదేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నర్రా నాగలక్ష్మి, జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య, పంచాయతీ రాజ్ ఏఈ చక్రవర్తి, ఈఓపిఆర్డీ ఊహరాణి, ఎంపీటీసీ నాజార్ ఖాన్, గ్రామ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

1 నుంచి నదీ పరీవాహక ప్రాంతంలో పాదయాత్ర

ప్రజాశక్తి-అద్దంకి


మాట్లాడుతున్న పూర్వపు కలెక్టర్ దాసరి శ్రీనివాసులు

గుండ్లకమ్మ నదీ పరీవాహక ప్రాంతంలో డిసెంబరు 1వ తేదీ నుంచి పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా పూర్వ కలెక్టర్ దాసరి శ్రీనివాసులు తెలిపారు. పట్టణంలోని మేదరమెట్ల రోడ్డు సోదరి నివేదిత ఆశ్రమంలో గురువారం దాసరి శ్రీనివాసులు మాట్లాడారు. గుండ్ల బ్రహ్మేశ్వరం నుంచి గుండాయపాలెం వరకు గుండ్లకమ్మ నది సముద్రంలో కలిసే వరకు ఉన్న నదీ పరివాహక ప్రాంతాన్ని పాదయాత్ర ద్వారా పరిశీలించి పూర్తి వివరాలు తెలుసుకొని అటు ప్రభుత్వాలకు, ఇటు భావితరాలకు ఉపయోగపడేలా పూర్తి సమాచారం సేకరించి అందిస్తానని పేర్కొన్నారు. ఈ సమయంలో ఈదర హరిబాబు, విద్వాన్ జ్యోతి చంద్రమౌళి, మన్నం త్రిమూర్తులును తన వద్దకు పిలిపించుకొని వారి అభిప్రాయాలతో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాటూరి నరసయ్య, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, కామేశ్వరశర్మ, చెన్నుపల్లి నాగేశ్వరావు, చేబ్రోలు సుబ్బయ్య, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఏటిఎంలో చోరీకి విఫలయత్నం

పలు దుకాణాల్లో రూ.10 వేల నగదు అపహరణ

ప్రజాశక్తి-చీరాల

మండల పరిధిలోని ఈపూరుపాలెం కూరగాయల మార్కెట్ సెంటర్లో గురువారం అర్ధరాత్రి పలు దుకాణాల్లో చోరీ జరిగింది. ఈపూరుపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని ఇరువురు యువకులు అర్ధరాత్రి మూడు దుకాణాల షెట్టర్, తాళాలు పగలకొట్టి రూ.10 వేలు నగదు అపహరించారు. సమీపంలో ఉన్న ఏటిఎంను కూడా పగలకొట్టే ప్రయత్నం చేశారు. కుదరకపోవడంతో అక్కడ నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో ఆయా దుకాణాల యజమానులు ఉదయాన్నే చూసుకుని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. చోరీకు పాల్పడిన వ్యక్తుల ఆచూకీ గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు


ప్రజాశక్తి-వేటపాలెం

మండల పరిధిలోని చల్లారెడ్డిపాలెం శారదానగర్ సమీపంలోని 216 జాతీయ రహదారిపై గురువారం ఆటో, బైక్ ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 వాహనంలో క్షతగాత్రులను చీరాల ఏరియా వైద్యశాలకు తరలించారు. సమాచారం అందుకొన్న వేటపాలెం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టనున్నట్లు వేటపాలెం ఎస్ఐ జి సురేష్ తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రజల నుంచి వచ్చే అన్ని రకాల సమస్యలను పరిశీలించి నిర్దిష్ట కాల వ్యవధిలో పరిష్కరించాలని మండల ప్రత్యేక అధికారి వెంకట్రావు అన్నారు. గురువారం మండలంలోని చెన్నుపల్లి గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ కేంద్రం, ఎంపీ యూపీ స్కూల్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బందికి తగు సూచనలు చేసి పనితీరు ఇంకా మెరుగుపరుచుకోవాలని తెలియజేశారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో వైఎస్సార్ సంపూర్ణ పోషణ పథకాన్ని తనిఖీ చేసి భోజన పదార్థాలను రుచి చూశారు. ప్రభుత్వ పాఠశాలలో నాడు నేడు రెండో విడతను పరిశీలించి తరగతి గదులను, రికార్డులను తనిఖీ చేశారు. వీరివెంట ఆయా శాఖల గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి రవికుమార్

21న బిసిల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి

ప్రజాశక్తి-పర్చూరు

బిసిలకు రిజర్వేషన్ స్థలాలు పూర్తి స్థాయిలో అందకుండానే అగ్రవర్ణాలలో వెనుకబడిన వారికి రిజర్వేషన్లు కల్పించటంలో ఆంతర్యమేమిటని బిసి సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ ప్రశ్నించారు. పర్చూరులో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇడబ్ల్యుఎస్ రిజర్వేషన్లపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పున: పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్ల ప్రక్రియను వ్యతిరేకిస్తూ ఈ నెల 21వ తేదీన కలెక్టరేట్ల ముట్టడి చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు ఆదేశాల మేరకు బాపట్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన ప్రదర్శన నిర్వహిస్తామని పేర్కొన్నారు. సుప్రీంకోర్టులో రిట్ వేయటానికి ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృషి చేస్తున్నారన్నారు. ఈ నెల 21 ఉదయం 9 గంటలకు బాపట్లలోని సిబిసి రోడ్డులో బిసి సంక్షేమ సంఘం కార్యాలయం నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ప్రదర్శన జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి బిసిలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు ఎం తాతయ్య, బంకా మాధవరావు, షేక్ ఖాశింవలి, ఎం శ్రీనివాసరావు, ప్రభు, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీయూపి పాఠశాలను తనిఖీ చేస్తున్న తహసీల్దార్ ఎం శిరీష

బాలల విద్యాభివృద్ధికి కృషి: తహశీల్దారు

ప్రజాశక్తి-నిజాంపట్నం

బాలల అభ్యున్నతికి, విద్యాభివృద్ధికి ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని తహసీల్దార్ ఎం శిరీష అన్నారు. గురువారం ఆమె నిజాంపట్నం మండలం పరిశావారిపాలెం ఎంపీయూపి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్షరాస్యతా శాతం పెంచేందుకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అన్ని వర్గాల వారికీ ఉన్నతమైన విద్యను అందించటానికి ప్రభుత్వం మన బడి, నాడు-నేడు, అమ్మఒడి వంటి పథకాలు అమలు చేస్తున్నదని, పిల్లలకు ఆహ్లాద వాతావరణంలో విద్యను అందించి వారి పురోభివద్ధికి తోడ్పాడాలని ఉపాధ్యాయులకు, విద్యార్థులకు సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం అమలు తీరు పర్యవేక్షించి, విద్యార్థులతో కలసి భోజనం చేశారు. దిండి సచివాలయాన్ని సందర్శించి సిబ్బంది పనితీరు, రికార్డులు పరిశీలించారు. ప్రభుత్వ భవన నిర్మాణాలు పర్యవేక్షించి, పనులు వేగవంతం చేయవలసినదిగా సిబ్బందికి సూచనలు చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం ఏలియా, వీఆర్వో శామ్యూల్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

చిక్కీల్లో పురుగులు

ప్రజాశక్తి-సంతమాగులూరు



చిక్కీలో ఉన్న పురుగులు

పిల్లల ఆరోగ్యానికి ప్రభుత్వం పౌష్టికాహార రూపంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పంపిణీ చేస్తున్న చిక్కీల్లో పురుగులు వచ్చిన ఘటన గురువారం ఏల్చూరు గ్రామంలో జరిగింది. నిత్యం బాలింతలకు, పిల్లలకు, ఇచ్చే ఈ చిక్కీలను బుధవారం కూడా పంపిణీ చేశారు. అనంతరం ఇంటికెళ్లి ప్యాకెట్‌ను ఓపెన్ చేయగా చిక్కీల్లో పురుగులున్నాయి. ఆరోగ్యం కోసం, పౌష్టికాహారం రూపంలో ఇచ్చే ఈ చిక్కీలు పురుగులతో కూడి ఉండడంతో లబ్ధిదారులు విస్మయం వ్యక్తం చేశారు. ఈ చిక్కీలను ఇలానే తింటే ఆరోగ్యం సంగతి అటుంచి, అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలవుతారని పలువురు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహించి నాణ్యమైన పౌష్టిక ఆహారాన్ని అందించే విధంగా చూడాలని లబ్ధిదారులు కోరుతున్నారు.



విద్యార్థులకు సైన్స్ పట్ల అవగాహన కల్పిస్తున్న జెవివి నాయకులు

జెవివి చెకుముకి సంబరాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

చెకుముకి మండల స్థాయి సైన్స్ సంబరాలు నిర్వహిస్తున్నామని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోట వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. గురువారం బాపట్ల మండలం వెదుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చెకుముకి అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా జరిగే ఈ పోటీల్లో విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనవిజ్ఞాన వేదిక గత 32 సంవత్సరాలుగా చెకుముకి మాస పత్రికను ప్రచురిస్తూ, ప్రతి ఏటా లక్షలాది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నదన్నారు. తద్వారా విద్యార్థులలో శాస్త్రీయ ఆలోచన, సామాజిక స్పృహ పెంచేలా కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివిఎస్ రత్నకళ, ఉపాధ్యాయులు ఎస్‌కే బాషా, డి భాస్కర్‌రావు, షేక్ సుభాని విద్యార్థులు పాల్గొన్నారు.

రైతు చూపు.. మిర్చి వైపు

పర్చూరు ప్రాంతంలో జోరుగా మిరప నాట్లు

ప్రజాశక్తి-పర్చూరు

పర్చూరు వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఖరీఫ్‌లో మిరప సాగు విస్తీర్ణం 15,490 ఎకరాలు కాగా ఇప్పటికి 9,902 ఎకరాల్లో సాగు చేశారు. ఇందులో సాధారణ రకం మిర్చి ఎక్కువగా సాగు చేశారు. పచ్చిమిర్చికి ఉపయోగపడుతుందనే ఆశతో ఎక్కువ మంది సాగు చేశారు. జిల్లాలో అత్యధికంగా మిర్చి పంట వేసేది పర్చూరు ప్రాంతంలోనే కావటం విశేషం. మిరప ధర బాగా ఎక్కువగా ఉండటంతో సాగు ఊపందుకుంది. మొన్నటి వరకు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా ఖరీఫ్‌లో మొక్కలు వేయాలని అనుకున్నా వీలుపడలేదు. ఇప్పటికే సాగు ఆలస్యమైందని రైతులు ఆందోళన చెందుతున్నారు. కొద్ది రోజులుగా దుక్కుల్లో ఎరువులు వేసి దున్నటంలో తలమునకలయ్యారు. నారు కోసం ముందుగానే నర్సరీ యజమానులతో మాట్లాడుకున్నారు. ఆ ప్రకారం నారు అందుబాటులో ఉన్నా రైతులు మొక్కలు తెచ్చి నాటే కార్యక్రమం చేపడుతున్నారు. ఎకరానికి 10 వేల నుంచి 12 వేల వరకు మొక్కలు అవసరమవుతాయి. ఒక్కో



పర్చూరు ప్రాంతంలో మిరప మొక్కలు నాటుతున్న కూలీలు

మొక్క రూ.1.75 నుంచి రూ.2 వరకు పెట్టి కొనుగోలు చేస్తున్నారు. రానున్న కాలంలో నారు ధర మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ఎకరంలో మొక్కలు నాటినందుకు కూలీలకు రూ.4 వేలు ఇస్తున్నారు. ఒక ఎకరంలో మొక్కలు నాటాలంటే రూ.25 వేల నుంచి రూ.28 వేల వరకు ఖర్చు పెట్టాల్సి వస్తుంది. గత సంవత్సరం కొత్త రకమైన తామరపురుగు వల్ల కాపు దశలోనే పీకేయాల్సి వచ్చింది. మిరప సాగు చేసిన వారిలో దాదాపు 75శాతం పైగా మిరప పైరు పీకేసి వేరు వేరు పైర్లు వేస్తున్నారు. అయినా తీవ్ర నష్టాలకు గురయ్యారు. ఈ తామర పురుగు కారణంగా గత సంవత్సరం దిగుబడి తగ్గటంతో మిర్చి ధర ఊహకందని విధంగా పెరిగింది. పంట చేతికి అందే సమయంలో క్వింటాలు రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు అమ్ముకున్నారు. ఆ తరువాత విపరీతంగా ధర పెరిగి క్వింటాలు రూ.25 వేలకు పైగా పలుకుతోంది. పంట నిల్వ ఉంచుకున్న రైతులకు, వ్యాపారులకు ఊహించని విధంగా ఆదాయం వచ్చింది. గత సంవత్సరం తామర పురుగుతో పైరు పీకేసి తీవ్రంగా నష్టపోయినా ప్రస్తుతం ఊపందుకున్న ధర రైతన్నలను మిర్చి సాగు వైపు మరలుస్తోంది. దిగుబడి తగ్గినా ధర బాగుండటంతో లాభాలు ఉండకపోతాయా అన్న ఆశతో సాగు చేస్తున్నారు. ప్రస్తుతం నెంబర్-5, తేజ, సాధారణ తదితర రకాలు గరిష్టంగా క్వింటా రూ.26 వేల నుంచి రూ.30 వేలకు ధర ఎగబాకింది. ఆశ అడియాశల మధ్య రైతులు ఊగిసలాడుతూ మరలా మిర్చి సాగు వైపే మొగ్గుచూపుతున్నారు. ఫలితం ఇక కాలమే నిర్ణయించనుంది.



జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందిస్తున్న ఆశా వర్కర్లు, నాయకులు

'ఆశా'ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఆశా వర్కర్స్ సమస్యలు పరిష్కరించాలని బాపట్ల జిల్లా డిఎంహెచ్‌ఓ విజయమ్మకు ఆశా వర్కర్ యూనియన్ సిఐటియు నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ ఆశావర్కర్లు 24 గంటల పాటు ఫీల్డులో వైద్యసేవలు అందిస్తు పనిచేస్తున్నారని, కానీ రాష్ట్ర ప్రభుత్వ నూతన నిబంధనల పేరుతో మూడు పూటలా ఫేస్ రీడింగ్ అటెండెన్స్ వేయాలని, లేకపోతే వేతనాలు కట్ చేస్తామనడం సమంజసం కాదన్నారు. ఫోన్ సిగ్నల్స్ లేనప్పుడు టెక్నికల్ కారణాలతో ఫేస్ హాజరుపడదని అన్నారు. ఆశా వర్కర్స్‌కు ఫేస్ రీడింగ్ అటెండెన్స్‌ని మినహాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి ధనలక్ష్మి, గౌరవాధ్యక్షులు సిహెచ్ మణిలాల్, సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సీహెచ్ మజుందార్, ఆశవర్కర్లు జిల్లా నాయకులు బి ఝాన్సీలక్ష్మి, వి ఆశా జోతి, డి సునంద తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు డాక్టర్ బాబూరావు చేయూత

ప్రజాశక్తి-చీరాల



వృద్ధులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న డాక్టర్ బాబూరావు, సుభాషిణి దంపతులు

రోటరీ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ బాబురావు సుభాషిణి దంపతులు ముగ్గురు అంధులకు, 9 మంది వృద్ధులకు ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. గురువారం డాక్టర్ బాబురావు సుభాషిణి దంపతుల పెళ్లి రోజు సందర్భంగా పట్టణం లోని స్థానిక రోటరీ కమ్యూనిటీ హాల్‌లోని క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముగ్గురు అంధులకు, తొమ్మిది మంది వృద్ధులకు, చేయూతనిచ్చారు. వారు మాట్లాడుతూ సమాజ సేవలో అందరూ ముందుండాలని, వృద్ధులకు, అంధులకు తమవంతు సాయంగా చేయూతనందించామని అన్నారు. అనంతరం అసిస్టెంట్ గవర్నర్‌గా నియమితులైన జోగుపర్తి వెంకట సురేష్‌ను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. క్లబ్ ప్రతినిధులు నళిని, లలిత, కుమారి రమేష్‌బాబు డివి సురేష్, వలివేటి మురళీకృష్ణ, గుత్రం రాఘవరావు కృష్ణమూర్తి ఐఎంఏ డాక్టర్స్ వాకర్స్, రోటరీ, ఇన్నర్‌వీల్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధి చెందాలి: బాచిన

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రజలు అన్ని రంగాల్లో ఆటంకాలను అధిగమించి అభివృద్ధి అయ్యేలా దీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర శాప్ నెట్ చైర్మన్ బాచిన కృష్ణ చైతన్య కోరారు. గురువారం మండలంలోని నక్కబొక్కలపాడు గ్రామంలోని హనుమాన్ సాయిబాబా దేవస్థానం 15వ వార్షికోత్సవ ప్రత్యేక పూజలో ఆయన పాల్గొన్నారు. మండల కన్వీనర్ చింతల పేరయ్య, సర్పంచ్ బుల్లిరామయ్య, ప్రసాద్ ఉన్నారు.

వైద్యులను గౌరవించాలి: బలరాం

నూతన ఐఎంఎ హాలు ప్రారంభం ● మత్స్యకార గ్రామాలను దత్తతకు తీసుకున్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్

ప్రజాశక్తి-చీరాల

వైద్యులు అందిస్తున్న సేవలు ఎంతో ప్రాముఖ్యమైనవని, అలాంటి వైద్యులను గౌరవించడం అందరి బాధ్యత అని చీరాల శాసనసభ్యులు కరణం బలరామకృష్ణమూర్తి, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కరణం వెంకటేష్ బాబు అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ చీరాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ పి శ్రీదేవి, డాక్టర్ పి శ్రీకాంత్ ఆధ్వర్యంలో గురువారం నూతన హంగులతో ఏర్పాటు చేసిన ఐఎంఏ హాలును పున్న ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి హాజరై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చీరాల పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందిస్తూ దూరప్రాంతాలకు వెళ్లకుండా అత్యాధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావటం అభినందనీయమని అన్నారు. వైద్యులందరూ ఐకమత్యంగా ఉన్నప్పుడే ఎలాంటి సమస్యలైనా పరిష్కరించుకోవటం సాధ్యమవుతుందని



ఐఎంఏ హాలును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

అన్నారు. వైద్యులందరికీ తాను అన్నివేళలా అందుబాటులో ఉండి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ముఖ్యంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్వర్యంలో చీరాల నియోజకవర్గంలో ఉన్న రామాపురం, వాడరేవు, కటారి పాలెం మత్స్యకార గ్రామాలను దత్తతకు తీసుకొని ఆ గ్రామాలలో మెడికల్ క్యాంపులు నిర్వహించి వైద్యపరంగా వారిని అన్ని విధాలుగా ఆదుకునేందుకు మంచి ఆలోచనతో ఐఎంఎ ముందుకు రావటం హర్షణీయమన్నారు.



ఐఎంఏ వైద్యులతో ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి

కార్యక్రమంలో ఐఎంఏ సీనియర్ వైద్యులు డాక్టర్ గోరంట్ల సుబ్బారావు, డాక్టర్ బాల శంకర్రావు, డాక్టర్ ఉమామహేశ్వరరావు, డాక్టర్ వి అమృతపాణి, డాక్టర్ భవానీ ప్రసాద్, డాక్టర్ సైదులు చౌదరి, డాక్టర్ గుంటుపల్లి సుబ్బారావు, డాక్టర్ పున్నారావు, డాక్టర్ పోలవరపు వెంకటప్రసాద్, డాక్టర్ రవికిరణ్, డాక్టర్ గోరంట్ల రాజేష్, డాక్టర్ యార్లగడ్డ అనీల్ చౌదరి, డాక్టర్ ఐ బాబూరావు పలువురు వైద్యులు పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపిదే అధికారం...

- మార్కాపురంలో కందుల విజయం తథ్యం
- పార్టీ విజయం కోసం కలిసికట్టుగా పనిచేయాలి
- టిడిపి విస్తృత స్థాయి సమావేశంలో మాజీ ఎమ్మెల్యే, టిడిపి పరిశీలకులు జనార్ధన్‌రెడ్డి


మాట్లాడుతున్న బిసి జనార్ధన్‌రెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి పాలనలో ఏ ఒక్కరూ సంతృప్తిగా లేరని, వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని బనగానిపల్లి మాజీ ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకులు బిసి.జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. టిడిపి మార్కాపురం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం వక్కలగడ్డ మల్లికార్జునరావు అధ్యక్షతన స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాలులో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో వివిధ వర్గాల ప్రజలు నష్టపోయాయన్నారు. చివరకు పేదలు కూడా నష్టపో యారన్నారు. వైసిపి ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఎన్నికల హామీలను 98 శాతం అమలు చేశామని చెప్పుకుం టున్నా... జనంలో వ్యతిరేకత కట్టలు తెచ్చుకుం టోందన్నారు. అధికార పార్టీ నాయకులు కొందరు బలహీనుల ఆస్తులను కాజేసేందుకు ఆక్రమణలకు దిగుతున్నారన్నారు. ప్రశ్నిస్తే కేసులతో బెదిరిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అక్రమ కేసులతో ప్రశ్నించే గొంతులను నొక్కుతున్నారన్నారు. మార్కాపురం లోనూ పెద్ద ఎత్తున భూ ఆక్రమణలు జరుగుతున్నాయని ఆరోపించారు. మార్కా పురంలో కోకొల్లలుగా జరిగిన భూ అక్రమాలకు 16 మంది రెవెన్యూ ఉద్యోగులు ఏకకాలంలో సస్పెండ్ కావడం అందుకు నిదర్శనమన్నారు. రైతు వర్గం సంతృప్తిగా లేదన్నారు. రైతులు పండించిన పంట దిగుబడులకు గిట్టుబాటు ధరలు లేవన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలు ఏ విధంగా పనిచేస్తున్నాయో రైతులకు తెలియనది కాదన్నారు. వైసిపి పాలనలో రౌడీ రాజ్యం కొనసాగుతోందన్నారు. నిత్యం జనంలో తిరుగుతున్న కందుల నారాయణరెడ్డిని గెలిపించుకోవాలని కోరారు. టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో దుర్మార్గపు పాలన సాగుతోందన్నారు. ప్రజల పక్షాన నిలుస్తున్నానని తనపై తప్పుడు కేసులు పెడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కేసులకు భయపడేది లేదన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా టిడిపి నాయకులు, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలన్నారు. అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు, కనిగిరి మాజీ ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, టిడిపి యర్రగొండపాలెం నియోకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు మాట్లాడుతూ పశ్చిమ ప్రకాశం వెనుకబాటులో ఉందన్నారు. మూడు రాజధానుల పేరుతో పెద్ద మోసం జరుగుతోందన్నారు. జిల్లాల విభజనలో మార్కాపురం జిల్లాగా చేయకుండా వైసిపి ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లాగా చేస్తామని చెప్పారు.

మార్కాపురం : టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడకలు గురువారం అట్టహాసంగా నిర్వహించారు. స్థానిక సౌజన్య కన్వెన్షన్ హాలులో జరిగిన ఈ వేడుకల్లో మార్కాపురం నియోజవకర్గ వ్యాప్తంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భారీగా తరలివచ్చిన అభిమానాలు గజమాలతో క్రేన్‌ల సహాయంతో కందులను సత్కరించారు. అభిమానులు తెచ్చిన భారీ కేక్‌ను కందుల కట్ చేశారు. కందుల నారాయణరెడ్డి ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, మార్కాపురం నియోజకవర్గ ప్రజలు ఆకాంక్షించారు. కందుల జన్మదిన వేడుకల్లో టిడిపి పరిశీలకులు, బనగానపల్లి మాజీ ఎమ్మెల్యే బిసి జనార్ధన్‌రెడ్డి, అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్, కొండపి ఎమ్మెల్యే డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి, కనిగిరి, ఒంగోలు మాజీ ఎమ్మెల్యేలు ఉగ్ర నరసింహారెడ్డి, దామచర్ల జనార్ధన్‌రావు, టిడిపి యర్రగొండపాలెం నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు పాల్గొన్నారు.

పొదిలి : టిడిపి మార్కాపురం నియోజక వర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెలేయ కందుల నారాయణరెడ్డి జన్మదిన వేడుకలను స్థానిక టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎన్‌ఎస్‌ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ ఆధ్వర్యంలో స్థానిక విశ్వనాథపురంలోని భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు కలిగిని పిల్లల సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం చిన్నారులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం కందులకు జన్మదిన శుభాక్షాంక్షలు తెలిపేందుకు ప్రత్యేక వాహనాల్లో మార్కాపురం తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పెద్దదోర్నాల : మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల నాగార్జునరెడ్డి సందర్భంగా టిడిపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరీక్షన్‌బాబు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు కందుల నారాయణరెడ్డిని కలిసి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో దొడ్డా శేషాద్రి, ఈదర మల్లయ్య, నాగేంద్రబాబు, చంటి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.


పాస్ పుస్తకాలు ఇస్తున్న దశ్యం

గిరిజనుల ఇంటివద్దకే స్టేట్ బ్యాంకు ఖాతాలు

ప్రజాశక్తి-శింగరాయకొండ

శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మల్లికార్జున్ నగర్ గిరిజన కాలనీలో భారతీయ స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా 50 కుటుంబాల వారికి ఉచితంగా ప్రధానమంత్రి జన్ ధన్ యోజన ఖాతాలు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు బ్యాంకు మేనేజర్ వెంగమాంబ చేతుల మీదుగా ఖాతా పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ పథకాలు, ఆరోగ్యశ్రీ లాంటి క్లెయిమ్ లబ్ది పొందటానికి బ్యాంకు ఖాతా తప్పనిసరి అని తెలిపారు. స్టేట్ బ్యాంకు కస్టమర్ సర్వీస్ పాయింట్ నిర్వాహకులు పంతగాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గిరిజన ప్రాంత ప్రజలకు చాలామందికి బ్యాంకు ఖాతాలు లేవని గుర్తించినట్లు తెలిపారు. గిరిజనులు పగటి పూట కూలీ పనికి వెళ్తారు కాబట్టి వీరికి అనుకూలమైన సమయం రాత్రి వేళల్లో వారు నివసించే ప్రాంతానికి వెళ్లి ఉచితంగా జీరో బ్యాలెన్స్ ఖాతాలు ప్రారంభించినట్లు తెలిపారు. కందుకూరు స్టేట్ బ్యాంకు ప్రాంతీయ కార్యాలయ మేనేజర్ లక్ష్మినారాయణ. శింగరాయకొండ బ్యాంకు సిబ్బంది అరిగెల నారాయణస్వామి పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వెటర్నరీ ఏడి యం.రవికుమార్

పశువుల రక్తనమూనాలు సేకరణ

ప్రజాశక్తి-కొండపి

ముద్ద చర్మ వ్యాధి నిర్ధారణ కోసం పశువుల నుంచి రక్తనమూనాలు సేకరిస్తున్నట్లు వెటర్నరీ ఏడి ఎం. రవికుమార్ తెలిపారు. తెల్లపశువుల నుంచి రక్తనమూనాలు మరియు చర్మ నమూనాలను గురువారం సేకరించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ మండలంలో ఎక్కడెనా పశువులకు ముద్ద చర్మ వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యశాల వైద్యులను సంప్రదిం చాలన్నారు. మండలంలో తెల్లపశువులు 502 ఉండగా ఇప్పటి వరకూ 381 పశువులకు మందుస్తు టీకాలు వేసినట్లు తెలిపారు. మరో రెండు రోజులలో మిగిలిన పశువులకు కూడా టీకాలు వేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారులు డాక్టర్ చంద్రశేఖర్ , డాక్టర్ మహర్షి, వెటర్నరీ ల్యాబ్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

విలేజ్ ఫోర్స్ ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం

ప్రజాశక్తి- కొమరోలు

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విలేజ్ ఫోర్స్ అధ్యక్షుడు శశి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమరోలు ఎస్ఐ సుబ్బరాజు, పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసరావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్రవంతి, ప్రభుత్వ పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధనోపాధ్యాయురాలు అశ్విని కుమార్, ఎంఇఒ కావడి వెంకటేశ్వర్లు, జూనియర్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ అల్లూరయ్య, రాజుపాలెం జడ్‌పి హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ కుమార్, విలేజ్ ఫోర్స్ టీం సభ్యులు కష్ణ కుమార్, పవన్,బాబు,రాజేష్, మంద మధు, చరణ్ పాల్గొన్నారు.

పేస్‌లో ముగిసిన రీజనల్ పాలిటెక్ ఫెస్ట్ వేడుకలు

ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు ప్రథమ బహుమతి


విజేతలకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు మండలం వల్లూరు గ్రామ సమీపంలోని పేస్ ఇంజినీరింగ్ కళాశాలలో గత రెండు రోజులుగా నిర్వహిస్తున్న రీజనల్ పాలి టెక్ ఫెస్ట్ 2022 వేడుకలు గురువారంతో ముగిశాయి. ప్రథమ బహుమతిగా ఒంగోలు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల రూ.25000, ద్వితీయ బహుమతి రూ.10,000 పేస్ కళాశాల విద్యార్థులు దక్కించుకున్నారు. ఈ సందర్భంగా పేస్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ ఫెస్ట్ వేడుకల సందర్భంగా పోటీలకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులు ఆటలలోని మెళుకువలు, నైపుణ్యాన్ని అలవరుచుకొని తదుపరి పోటీలకు సన్నద్ధం అయ్యేందుకు ఈ పోటీలు ఎంతగానో దోహదపడతాయన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రిపుల్ ఐటీ కళాశాల డైరెక్టర్ జయరామిరెడ్డి, న్యాయ నిర్ణేతలుగా పలు కళాశాలల విభాగాతిపతులు, ఎపిడిసిఎల్ ఎస్ఇ సత్యనారాయణ, బాలనాగిరెడ్డి, పేస్ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ కోటిరెడ్డి, ప్రభుత్వ పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శివప్రసాద్, పేస్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ జివికె.మూర్తి, ఎఒ రమణబాబు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధి చేసి చూపిస్తాం

పేదలందరికీ సంక్షేమం అందిస్తాం... ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి


సిసి రోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తామని, పేదలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీలోని 15వ వార్డులో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం సాయంత్రం జరిగింది. ఈ సందర్భంగా వార్డులో ఇటీవల రూ. 15 లక్షల వ్యయంతో నిర్మించిన సిమెంటు రహదారిని, సైడు కాలువలను ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా అర్హత ఉండి పథకాలు అందకుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చిర్లంచెర్ల బాలమురళీక్రిష్ణ, వైస్ చైర్మన్‌లు షేక్ ఇస్మాయిల్, సిహెచ్.అంజమ్మ శ్రీనివాస్, ఆ వార్డు కౌన్సిలర్ శ్రీరాం సుంకయ్య, కో ఆప్షన్ సభ్యురాలు గుంటక వనజాక్షి చెన్నారెడ్డి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న ఉద్యానవన శాఖాధికారి

మిరప సాగుపై అవగాహన

ప్రజాశక్తి- సంతనూతలపాడు రూరల్

మండల పరిధిలోని మంగమూరు, సంతనూతలపాడు గ్రామాలలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో మిరప సాగు చేస్తున్న రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యానవన శాఖ అధికారి ప్రత్యూష మాట్లాడుతూ మిర్చి నల్ల తామర తెగులు సోకే ప్రమాదం ఉన్నట్లు తెలిపారు. దాని నివారణకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్ఎ సౌజన్య, విఎఎ దుర్గాప్రసాద్, రైతులు పాల్గొన్నారు.


డ్రోన్ల ద్వారా పిచికారి చేస్తున్న దృశ్యం

డ్రోన్ల ద్వారా పిచికారితో సమయం ఆదా

ప్రజాశక్తి -మద్దిపాడు

డ్రోన్ ద్వారా పంటలకు మందులు పిచికారీ చేయడం వల్ల సమయం ఆదా కావడంతో పాలు పలు ప్రయోజనాలు ఉంటాయని ఎఒ రమేష్ బాబు తెలిపారు. మండల పరిధిలోని అన్నంగి గ్రామంలో రైతు బోడపాటి వెంకటేశ్వర్లు కోటేశ్వరరావు కు చెందిన జూట్ పంటకు డ్రోన్ ద్వారా గురువారం మందు పిచికారీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్సరావుపేటకు చెందిన సాంకేతిక నిపుణుడు శ్రీనివాస రెడ్డి, ఎఇఒ శేషయ్య, విఎఎలు రాజు, ప్రసన్న, రైతులు పాల్గొన్నారు

బాల్య వివాహాలను అరికట్టాలి : సిడిపిఒ

ప్రజాశక్తి-పామూరు

బాల్యవివాహాలను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని సిడిపిఒ సంగీత లక్ష్మి తెలిపారు. మహిళా శిశు సంక్షేమ శాఖ, స్వయంకషి సేవాసంస్థ ఆధ్వర్యంలో స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో గురువారం బాలల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల హక్కులు, బాల్య వివాహాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిడిపిఒ సంగీత లక్ష్మి, స్వయంకషి సేవాసంస్థ అధ్యక్షుడు నాయబ్ రసూల్ మాట్లాడుతూ బాలలకు జాతి, మతం, లింగం, సామర్థ్యాలు, ఆలోచనా నైపుణ్యాలు, కుటుంబ నేపథ్యం వంటి అంశాలతో నిమిత్తం లేకుండా అందరికి సమాన హక్కులు వర్తిస్తాయన్నారు. బాలలకు రాజ్యాంగం సమానత్వపు హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛ, జీవన భద్రత, దోపిడీ , అణచివేతకు గురికాకుండా వుండే హక్కులు


విద్యార్థినిలతో మాట్లాడుతున్న సిడిపిఒ సంగీత లక్ష్మి

ప్రసాదించిందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ సూపర్ వైజర్ దేవకపవరం, కెజిబివి ఇన్‌ఛార్జి స్పెషల్ ఆఫీసర్ వై. హెప్సెబా, అంగన్‌వాడీ కార్యకర్త రామ సుబ్బులు, ఉపాధ్యాయునులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

యర్రగొండపాలెం : బాల్య వివాహాలు చేస్తే బాలికల జీవితం నాశనం అవుతోందని సీడీపీవో ఎం పద్మావతి తెలిపారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశపు భవనంలో బాల్య వివాహాలు నిరోధక కమిటి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ కె రవీంద్రారెడ్డి మాట్లాడుతూ బాల్యంలో వివాహాల కారణంగా ఆడపిల్లల ఆరోగ్యం క్షీణిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్య వివాహాలు చట్ట రీత్యా నేరమని స్పష్టం చేశారు. ఎంపిడివో రామసుబ్బ రంగయ్య మాట్లాడుతూ అవగాహన లోపంతో చిన్న వయసులో బాలికలకు వివాహాలు చేయడంతో అనేక సమస్యలు వస్తున్నాయని పేర్కొన్నారు. పల్లె గ్రామాలలో ఎక్కువ శాతం మైనర్ వివాహాలు చేస్తున్నారని తెలిపారు. అలాంటి వారికీ మైనర్ వివాహాల కారణంగా వచ్చే చెడు ఫలితాలపై అవగాహన కల్పించాలని అంగన్‌వాడీ సిబ్బందికి సూ చించారు. ఎంఈవో పి ఆంజనేయులు మాట్లాడుతూ మైనర్ బాలికలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరమన్నారు. అలా చేస్తే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ రామ సుబ్బారెడ్డి, అంగన్‌వాడీ సూపర్ వైజర్లు పద్మజ, సుబ్బమ్మ, హైమావతి, షార్ప్ ప్రతినిధి మరియబాబు పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

ప్రజాశక్తి-పొన్నలూరు

మండల పరిధిలోని మాలెపాడు గ్రామంలోనున్న కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో మూడు అధ్యాప కులకు పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ బి.సుభాషి గురువారం తెలిపా రు.ఇంగ్లీష్, ఫిజిక్స్, కెమిస్ట్రీ పోస్టులకు పీజీ బిఇడి అర్హత కలిగిన వారు అర్హులని తెలిపారు. ఆసక్తి కలిగిని ఈనెల 18న ఒరిజినల్ సర్టిఫికెట్‌లతో హాజరు కావాలని ఆమె తెలిపారు. **కనిగిరి :**కనిగిరి పట్టణంలోని కెజిబివిలో ఖాళీగా ఉన్న పిజిటి అధ్యాపక పోస్టులకు ఈనెల 18వతేదిలోగా దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ సయ్యద్ హసీనాబేగం తెలియజేశారు. ఫిజిక్స్ 1, తెలుగు 1 పోస్టులు ఖాళీగా ఉన్నా యని పోస్ట్‌గ్రాడ్యుయేషన్, బిఇడి చదివిన వారు అర్హులని తెలిపారు. ఒరిజనల్ ధృవపత్రాలతో డెమో క్లాస్‌కు హాజరు కావాలని సూచించారు. వివరాలకు 7661833448 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు **యర్రగొండపాలెం :** యర్రగొండపాలెంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టుల్లో పనిచేసేందుకు అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కెజిబివి ఎస్ఒ తిరుమలాదేవి తెలిపారు. జూనియర్ ఇంటర్ విద్యార్థినులకు జువాలజీ సబ్జెక్టు బోధించుటకు అర్హులైన మహిళా బోధకులు అవసరమన్నారు. దరఖాస్తులను శుక్రవారం సాయంత్రం లోగా అందజేయాలని తెలిపారు.


రికార్డులు పరిశీలిస్తున్న వ్యవసాయాధికారి

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు పట్టణం, మండల పరిధిలోని ముండ్లపాడు గ్రామంలోనున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలను ఎఒ వైవి.భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓ ఫాం, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు, లైసెన్స్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ భాస్కర్‌రెడ్డి మాట్లా డుతూ బయో పురుగు మందుల విక్రయానికి ఫారం జి2 తప్పనిసరిగా ఉండాలని దుకాణదారులకు సూచిం చారు. ఫారం జి2 లేని ఉత్పత్తులను అమ్మకాలను నిలుపుదల చేసి నట్లు ఆయన తెలిపారు. పురుగు మందులు లైసెన్లు ఉన్న దుకాణాల్లోనే రైతులు ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డిపిఒ నారాయణ రెడ్డి

పారిశుధ్యం పంచాయతీల బాధ్యత

డిపిఒ నారాయణరెడ్డి

ప్రజాశక్తి - కొత్తపట్నం

పారిశుధ్యం పంచాయతీల ప్రాథమిక బాధ్యత అని డిపిఒ నారాయణరెడ్డి అన్నారు. గురువారం కొత్తపట్నం మండలం కె పల్లెపాలెం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను, చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించారు. వారంలోపు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. పారిశుధ్య కార్యక్రమాలపై గ్రామనాయకులు, ప్రజలు అవగాహన కలిగి ఉండాలన్నారు. రోడ్లపై చెత్తకుప్పలను తొలగించాలని, షెడ్‌కు చుట్టూ కంచె నిర్మించాలని సూచించారు. పారిశుధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో విస్తరణాధికారి బాలచెన్నయ్య, సర్పంచ్ వి.ఆనందరావు, పంచాయతీ కార్యదర్శి శ్యామ్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

రాష్ట్ర యుజివల్స్ ఛాలెంజ్ అధ్యక్షుడు, వాణిజ్య విభాగం డిప్యూటీ అసిస్టెంట్ కమిషనర్ జివి.రవీంద్రబాబు స్థానిక గ్రంథాలయాన్ని గురువారం సందర్శించారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు కవులను సన్మానించారు. అనంతరం రవీంద్రబాబు పురాతన తాళపత్ర గ్రంథాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోర్నాల గ్రంథాలయంలో ఆధునికంగా ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. కంప్యూటర్ యుగంలో కంప్యూటర్లకే పరిమితం కాకుండా గ్రంథాలయాలకు వెళ్ళి పురాతన గ్రంథాలతోపాటు తాళపత్ర గ్రంథాలను తెలుసు కోవాల్సిన ప్రాధాన్యత గురించి వివరించారు. ఈ కార్య క్రమంలో గ్రంథపాలకుడు వెంకటేశ్వరరెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు. **వెలిగండ్ల :** స్థానిక శాఖా గ్రంథాలయంలో 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు గురువారం ఆటల పోటీలను నిర్వహించారు. పరుగుపందెం, తాడు లాగుట తదితర పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి స్కూల్ కరస్పాండెంట్ డివి.కొండమ్మ, మాగులూరి జ్యోత్స్నాదేవి, గ్రంథపాలకుడు అళ్ల భాస్కరరావు, కెజిబివి స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **కనిగిరి:** కనిగిరి పట్టణంలోని గ్రంథాలయంలో 55వ


తాళపత్ర గ్రంథాలను పరిశీలిస్తున్న దృశ్యం

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని గురువారం కవి సమ్మేళనం నిర్వహించారు. ఈసందర్భంగా కవులను ఘనంగా సన్మానించారు. విశ్రాంత ఎంఇఒ, ప్రముఖకవి కొండ్రెడ్డి వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతంలో అనేకమంది కవులు ఉన్నారని వారందరిని ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రంథపాల కుడు షేక్ అహ్మద్ షరీఫ్, కవులు రవికుమార్, బృంగి సుబ్రమణ్యం, ప్రసాదరెడ్డి, పాపారాయుడు, కె భాస్కర్‌రెడ్డి, అంకాళేశ్వరి పాల్గొన్నారు.

దర్శి : 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు వక్తృత్వ, ఆటలు, చిత్రలేఖన పోటీలు గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఎల్. సుమతి, విశ్రాంత ఉపాధ్యాయులు నాసరయ్య, రుద్రయ్య, ఉపాధ్యాయులు సురేష్, ఆనంద్, పాఠశాల హెడ్‌మాస్టర్ వెంకటేశ్వర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-దొనకొండ

కెనరా బ్యాంక్ పథకాలను ఖాతాదారులు సద్వినియోగం చేసుకోవాలని గురువారం జరిగిన ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన సదస్సులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ అశోక్ మాట్లాడుతూ జాతీయ వ్యవసాయ గ్రామీణ అభివద్ధి బ్యాంకు నాబార్డు వారి ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరూ బ్యాంకు డిపాజిట్లు చేసుకోవాలని సూచించారు. బ్యాంకులో రుణాలు తీసుకుని వాటిని సకాలంలో చెల్లించాలని అలాగే ప్రధానమంత్రి జన్ధన్ భీమా యోజన పథకాలు, నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలని, ప్రతి ఒక్కరు కూడా రూపే కార్డును వినియోగించాలన్నారు. బ్యాంకులో హౌసింగ్, ట్రాక్టర్ల లోన్లు బంగారు పైన రుణాలు, స్వయం సహాయక బృందాలకు, పంటలకు రుణాలు పొందాలన్నారు. ప్రతి ఒక్కరు కూడా పొందిన రుణాలను సకాలంలో చెల్లించి బ్యాంకులో మంచి గుర్తింపు పొందాలన్నారు.


ఖాతాదారులతో మాట్లాడుతున్న మేనేజర్

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకం, అటల్ పెన్షన్ యోజన ప్రతి మనిషి కూడా ఇన్సూరెన్స్ ఉండాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కేఎస్ రూరల్ మీడియా కళాసంస్థ మురళి, శశి, బ్రహ్మయ్య, లక్ష్మయ్య కళాజాత బందం పాటలు, మాటల ద్వారా మ్యాజిక్ రూపంలో ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మేనేజర్ అశోక్, అధికారులు వెంకట్, కాశయ్య, ఖాతాదారులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు

రైతు సంఘం కార్యదర్శి మాతృవియోగం

యర్రగొండపాలెం: మండల రైతు సంఘం కార్యదర్శి దండా బాదర్‌రెడ్డి మాతృమూర్తి దండా వీరమ్మ (85) గురువారం మృతి చెందారు. దండా బాదర్‌రెడ్డి వీరభద్రాపురం గ్రామానికి చెందినవాడు. గతంలో సర్పంచిగా పని చేశారు. ప్రస్తుతం రైతు సంఘం మండల కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. విషయం తెలుసుకున్న రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి దండా బాదర్‌రెడ్డి కుటుంబానికి సంతాపం తెలిపారు. సానుభూతిని ప్రకటించారు.


అన్నదానం చేస్తున్న నాయకులు

ఓబుల్‌రెడ్డి సేవలు మరువలేనివి

ప్రజాశక్తి-పొదిలి

టిడిపి మండల మాజీ అధ్యక్షుడు, మాదాలవారిపాలెం మాజీ సర్పంచి దివంగత మీగడ ఓబులరెడ్డి సేవలు మరువలేని పలువురు వక్తలు కొనియాడారు. ఓబుల్‌రెడ్డి 7వ వర్ధంతి సందర్భంగా కొత్తూరులో ఆయన స్నేహితులు, అభిమానుల ఆధ్వర్యంలో గురువారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన టిడిపి చేసిన చేసిన సేవలను వారు గుర్తు చేసుకున్నారు. తొలుత ఓబుల్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

19న షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక

ప్రజాశక్తి-పొదిలి

అండర్-19 షూటింగ్ బాల్ బాలబాలికల జిల్లా జట్ల ఎంపిక ఈనెల 19న పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజింగ్ సెక్రటరీ రత్నకుమార్ తెలిపారు. 1/12/2003 తరువాత జన్మించిన బాలబాలికలు ఈ ఎంపికల్లో పాల్గొనేందుకు అర్హులని ఆయన తెలిపారు. ఎంపికలకు వచ్చే బాలబాలికలు ఆధార్ కార్డు, వయసు ధ్రువీకరణ పత్రం, పాస్‌ఫోర్టు సైజ్ ఫోటో తమ తెచ్చుకోవాలన్నారు. పూర్తి వివరాలకు ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల పీడీ ప్రసాద్‌ను 9966164260 సెల్ నంబరులో సంప్రదించాలన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-సంతనూతలపాడు రూరల్

మండలంలోని కామేపల్లివారిపాలెంలో నిర్మిస్తున్న అంగనవాడీ కేంద్ర భవన నిర్మాణానికి జడ్‌పిటిసి దుంపా రమణమ్మ, స్థానిక జాగర్లమూడి గౌతమి గురువారం శంకుస్థాపన చేశారు. నాడు-నేడు పథకం ద్వారా రూ.13 లక్షల వ్యయంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నారాయణరెడ్డి, విఆర్ఒ కిషోర్, సచివాలయ సిబ్బంది పావని, అంగన్‌వాడీ కార్యకర్త పూర్ణచంద్రావతి పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల ఇష్టకామేశ్వరీ గిరిజన గూడెంలో గురువారం ప్రభుత్వ వైద్యులు డాక్టర్ ఎం శ్రీనివాసరావు, డాక్టర్ చంద్రఖర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గర్భిణీలు, చిన్నారులకు అవసరమైన టీకాలు వేశారు. రక్తహీనతతో బాధపడుతున్న వారికి ఐరన్ ఇంజక్షన్లు వేసి ప్రొటీన్ పౌడర్లు పంపిణీ చేశారు. సాధారణ జలుబు, జ్వరాల వారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది నలగాటి వెంకట్రామయ్య నాయుడు, మాధవీలత, జ్యోతిరాణి, కమ్యూనిటి హెల్త్ ఆర్గనైజర్లు పాల్గొన్నారు.

ప్రజాశక్తి
7
శుక్రవారం 18 నవంబర్ 2022

అధ్వానంగా టంగుటూరు- కొండపి రోడ్డు

- అతుకులతోనే సరి..
- ప్రమాదాల బారిన పడుతున్న వాహన చోదకులు


వర్షం నిలిచినా మురికి నీటితో అధ్వాన్నంగా ఉన్న రోడ్డు

ప్రజాశక్తి-టంగుటూరు

టంగుటూరు బస్ స్టాప్ సెంటర్ నుంచి కొండపి రోడ్డులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి వరకు ప్రధాన రహదారి పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత మూడేళ్లుగా అధికారులు ఈ రహదారి గురించి పట్టించుకోవడం లేదు. ఈ రోడ్డును నూతనంగా నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వ న్యూ డెవలప్ మెంట్ బ్యాంకు (ఎన్‌డిబి) ద్వారా నిధులు మంజూరు చేసి ఉంది. చిత్తూరు జిల్లాకు చెందిన అధికార పార్టీ ప్రజా ప్రతినిధి కాంట్రాక్టు దక్కించుకున్నారు. ఇదే కాంట్రాక్టర్ ప్రస్తుతం జిల్లాలోని మార్కాపురం, కంభం, గిద్దలూరు, కనిగిరి పలు ప్రాంతాలలో ఎన్‌డిబి నిధులతో రోడ్లు పనులు చేస్తున్నారు. పశ్చిమ ప్రాంతంలో పనులు మొత్తం పూర్తయితేనే ఇక్కడ పనులు ప్రారంభిస్తామని కాంట్రాక్టర్ చెబుతున్నారు. టంగుటూరు – కొండపి రోడ్డులోనే వైసిపి కొండపి నియోజక ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు కార్యాలయం ఉంది.. ఈ నేపథ్యంలో అశోక్ బాబు పలుమార్లు ఆర్‌అండ్‌బి అధికారులతో రోడ్డు నిర్మాణం గురించి మాట్లాడారు. అధికారులు పనులు చేస్తామని చెబుతున్నారే తప్ప పనులు ప్రారంభం కాలేదు. దీంతో ఎప్పటికప్పుడు రోడ్డుకు మట్టి పోసి తాత్కాలిక అతుకులతో మమ అనిపిస్తున్నారు. వర్షం కురిస్తే రోడ్డుపై ఉన్న మట్టి కొట్టుకుపోయి రహదారి మళ్లీ అధ్వానంగా మారుతోంది. ఈ రోడ్డులోనే వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, అనేక గ్రామాలు ఉన్నాయి. దీంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. రహదారిపై ఏర్పడిన గుంతల కారణంగా వాహన చోదకులు తరచూ ప్రమాదాల బారీన పడుతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బి ఉన్నతాధికారులు స్పందించి టంగుటూరు – కొండపి రోడ్డును శాశ్వతంగా నిర్మించి ప్రమాదాల బారీ నుంచి తమను గట్టెక్కించాలని వాహన చోదకులు కోరుతున్నారు.


ఎంపిడిఒ ఈశ్వరమ్మకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

నేడు ఎంపిడిఒ కార్యాలయం వద్ద ధర్నా

ప్రజాశక్తి-సిఎస్.పురం

బైపాస్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేయాలని కోరుతూ నేడు మండల పరిషత్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు సిపిఎం సిఎస్‌పురం పట్టణ కార్యదర్శి ఊసా రాజ్యలక్ష్మి తెలిపారు. రోడ్డు నిర్మాణంలో భాగంగా కంకర తోలి నెలలు గడుస్తున్న ఇంతవరకూ పనులు ప్రారంభించలేదని తెలిపారు. అనంతరం ఎంపిడిఒ ఈశ్వరమ్మకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు

ప్రజాశక్తి-కొనకనమిట్ల

కొనకనమిట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరుగురికి గురువారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు స్థానిక వైద్యాధికారులు డాక్టర్ ఎస్‌పిఎ బాలయ్య, డాక్టర్ కె.సురేఖ తెలిపారు. కొనకనమిట్ల, పొదిలి, మర్రిపూడి మండలాలకు చెందిన ఆరుగురికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించినట్లు తెలిపారు.


ఆపరేషన్ కోసం వెళుతున్న వృద్ధులు

పేదరికం కారణంగా అంధులు కాకూడదు
-డాక్టర్ ఉగ్ర

ప్రజాశక్తి-కనిగిరి

పేదల జీవితాల్లో వెలుగులు నింపటమే తన లక్ష్యమని, ఎవరూ పేదరికం కారణంగా అంధులుగా మారకూడదని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలియజేశారు. ఆయన ఆధ్వర్యంలో ఈనెల 13న కనిగిరి అమరావతి గ్రౌండ్స్‌లో ఉచిత మెగా నేత్ర వైద్యశిబిరం నిర్వహించగా శస్త్రచికిత్సకు ఎంపికైన వృద్ధులను గుంటూరు శంకనేత్రాలయంకు విడతల వారీగా తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో గురువారం 90మంది వృద్ధులను గుంటూరు శంకర నేత్రాలయంకు తరలించారు. ఉచిత నేత్ర వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసరెడ్డి, నాయకులు షేక్ ఫిరోజ్, షేక్ అహ్మద్, పిచ్చాల శ్రీనివాసరెడ్డి, నారపురెడ్డి శ్రీనివాసరెడ్డి, చింతలపూడి తిరుపాలు, ఆర్‌వి నారాయణ, తమ్మినేని వెంకటరెడ్డి, జంషీర్ అహ్మద్, కరాటే యాసిన్ తదితరులు పాల్గొన్నారు.

రబీ సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి- జరుగుమల్లి


మాట్లాడుతున్న ఎఒ యుగంధర్ రెడ్డి

మండల పరిధిలోనిచింతలపాలెం, పైడిపాడు, నర్సింగోలు గ్రామాలలో ఒంగోలు జిల్లా వనరుల కేంద్రం వారి ఆధ్వర్యంలో రబీ సాగుకు సన్నద్ధత పై రైతులకు గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎఒ యుగంధర రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా శింగరాయకొండ సహాయ వ్యవసాయ సంచాలకులు ఇ.నిర్మలాకుమారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం. ప్రభాకరరావు రబీ సాగుకు సన్నద్ధత గురించి రైతులకు పలు సూచనలు ఇచ్చారు. రబీ సాగులో ప్రధాన పంట శనగ కాబట్టి శనగ సాగులో కొద్దిపాటి మెళకువలు పాటిస్తే ఖర్చులు తగ్గించుకుని నాణ్యమైన అధిక దిగుబడులు పొందవచ్చని తెలిపారు. శనగ పైరు వేసేందుకు ఎకరానికి 18 కిలోల యూరియా,125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ లేదా 50 కిలోల డిఎపి దుక్కిలో వేయాలన్నారు. వాటి ద్వారా శనగ పైరుకు నత్రజని, భాస్వరం అందుతాయని తెలిపారు.

గిరిజనులు ప్రభుత్వపథకాలు వినియోగించుకోవాలి

వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి అశోక్ బాబు


సమావేశంలో మాట్లాడుతున్న వరికూటి

ప్రజాశక్తి-శింగరాయకొండ

గిరిజనులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్ బాబు తెలిపారు. శింగరాయకొండ మండలం పాత శింగరాయకొండ పంచాయతీ పరిధిలోని మల్లికార్జున్ నగర్ గిరినులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్‌బాబు మాట్లాడుతూ గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న సమయంలో గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ పథకాలు పూర్తిస్థాయిలో రాలేదని తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. పొదుపు గ్రూపులో చేరని మహిళలు ఇక్కడ అధికంగా ఉన్నారని తెలిపారు. అధికారులు మల్లికార్జున్ నగర్ లోని ప్రతి మహిళను డ్వాక్రా గ్రూపులో చేర్చి వారికి ప్రభుత్వం ద్వారా చేయూత అందేలా కృషి చేయాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా వారికి జాబ్ కార్డులు ఇవ్వాలని సూచించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బడుగు, బలహీనవర్గాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో వెలుగు ఎంపిఎం ఆదిశేషు ,ఉపాధి హామీ పథకం ఎపిఒ సుధాకర్, వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి, సర్పంచి వల్లూరు రాజ్యలక్ష్మి , ఎంపిటిసి కత్తి ఝాన్సీ , పంచాయతీ కార్యదర్శి సింగరాజు మారుతీ బాబు, వైసిపి నాయకులు గాలి బుజ్జి ,గాలి బాలాజీ , గిరిజన సంఘం నాయకుడు బొజ్జ రాకేష్ పాల్గొన్నారు.

నేడు చెకుముఖి ప్రతిభా పరీక్ష

ప్రజాశక్తి-శింగరాయకొండ

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శింగరాయకొండ మండలం మూలగుంటపాడు లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 8.9.10 తరగతుల విద్యార్థులకు శుక్రవారం చెకుముకి ప్రతిభా పరీక్ష నిర్వహిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు కోటపాటి. నారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 7 ప్రైవేట్ 5 ప్రభుత్వ పాఠశాలల నుంచి 36 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష అనంతరం విజేతలకు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు డాక్టర్ బి.హరిబాబు, విశ్రాంత ఎంఇఒ ఎం.నరసింహారావు, ఉపాధ్యాయులు జె.కేశవ రాజు, హరేరామ పాల్గొనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

నేడు మంత్రి సురేష్ వైపాలెం రాక

ప్రజాశక్తి-యర్రగొండపాలెం


మంత్రి సురేష్

రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. తొలుత త్రిపురాంతకం మండలం దూపాడు గ్రామంలో సాగర్ మెయిన్ కెనాల్ నుంచి మార్కాపురం పట్టణానికి సాగర్ జలాలు సరఫరా చేసే పైప్ లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం యర్రగొండపాలెంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలోని వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రంలో సిఎం కప్ ఆటల పోటీలను ప్రారంభిస్తారు.

నేడు జగనన్న క్రీడా సంబరాలు

దరిశి: నియోజకవర్గ స్థాయిలో జగనన్న క్రీడా సంబరాలు శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.కుసుమకుమారి తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో క్రీడలకు ఎంపికైన కబడ్డీ, వాలీబాల్ బాలబాలికలకు, క్రికెట్ పోటీలు బాలురకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలి

ప్రజాశక్తి-పెద్దారవీడు

రైతులందరూ పిఎం కిసాన్ కోసం తప్పనిసరిగా ఈకేవైసీ చేయించుకోవాలని వ్యవసాయ సహాయసంచాలకులు రమాదేవి అన్నారు. స్థానిక వ్యవసాయశాఖ కార్యాలయం వద్ద గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయ సంచాలకులు రమాదేవి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసి పంటలకు ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఇకెవైసి, పిఎం కిసాన్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎఒ బుజ్జిబాయి, రైతు భరోసా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-పెద్దారవీడు

మండల పరిధిలోని ఎస్.కొత్తపల్లి గ్రామంలో సర్పంచి వెన్నా సంజీవ శివకష్ణారెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురంలోని ఎల్.వి.ప్రసాద్ హాస్పిటల్ వారి సౌజన్యంతో గురువారం ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచి వెన్నా శివకష్ణారెడ్డి మాట్లాడుతూ ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలకు సేవలు అందించడం సంతోషకరమన్నారు. ఈ వైద్యశిబిరంలో 50 మంది వృద్ధులకు కంటి పరీక్షించారు. అందులో19 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కెవి. రెడ్డి, ఉప సర్పంచి మువ్వ కుమారి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

19న ఉచిత మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి -మద్దిపాడు

మండల పరిధిలోని నందిపాడు ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘం లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ నెల 19న ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు పాలక వర్గసభ్యులు గురువారం తెలిపారు. ఈ వైద్యశిబిరం మద్దిపాడులోని కడియాల యానాదియ్య కళాశాల కు సమీపంలోనున్న సహకార సంఘం కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో వివిధ రకాల వ్యాధులకు ప్రముఖ వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం జెండాను ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

సచివాలయాల్లో తనిఖీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

పెద్దదోర్నాలలోని -1, 4 సచివాలయాలను ఐటిడిఎ పిఒ రవీంద్రారెడ్డి గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది తమ పని తీరు మెరుగుపరుచుకోవాలన్నారు. సచివాలయాల ద్వారా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించి పేదల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, సాంకేతిక సహాయకులు షేక్ లాలాఅహ్మద్ పాల్గొన్నారు.


భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్

అదనపు గదులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-కనిగిరి

నాడునేడు పథకం ద్వారా ప్రవేటుపాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ తెలియజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని చింతలపాలెం జడ్పీ ఉన్నత పాఠశాలలో రెండవ విడతగా మంజూరైన రూ 60 లక్షల నిధులతో నిర్మిచనున్న అదనపు తరగతుల నిర్మాణానికి ఆయన గురువారం భూమి పూజచేశారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎంఇఒ ప్రసాద్‌రావు, హెచ్‌ఎం రామశర్మ, వైసిపి నాయకులు నక్కా రామకృష్ణ, రామనబోయిన శ్రీనివాసులు, దాసరి మురళి, యోగిరెడ్డి శ్రీనివాసులరెడ్డి, మోహిద్దీన్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శింగరాయ కొండలో మహిళ దారుణ హత్య

- బంగారం కోసం వచ్చి హతమార్చిన దుండగులు
- రంగంలోకి దిగిన పోలీసులు


హత్యకు గురైన నారాయణమ్మ

ప్రజాశక్తి - శింగరాయకొండ

బంగారు నగల కోసం గుర్తుతెలియని వ్యక్తులు ఓ మహిళను దారుణంగా హత్య చేశారు. ఈ ఘటన శింగరాయకొండలోని గంజి వారి కళ్యాణ మండపం పక్కన ఉన్న హనుమాన్ నగర్‌లో గురువారం రాత్రి చోటు చేసుకుంది. హనుమాన్ నగర్‌లో ఒంటున్న పులి బండ్ల నారాయణమ్మ (65) అనే మహిళను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేశారు. ఇద్దరు యువకులు రాత్రి సమయం మృతురాలికి ఇంట్లోకి ప్రవేశించారు. ఆమె ఒంటి మీద బంగారం ఉండటాన్ని గమనించి ఇంట్లోకి ప్రవేశించారు. ఇంట్లో నారాయణ ఒంటరిగా ఉండడంతో. ఆమె ఒంటిపై ఉన్న 35 సవర్ల బంగారాన్ని తీసుకొనేందుకు ప్రయత్నించారు. అందుకు ఆమె నిరాకరించడంతో హత్య చేశారు. అనంతరం ఆమె ఒంటిపై ఉన్న 35 సవర్ల బంగారాన్ని తీసుకుపోయారు. దుండగులు గోడ దూకడాన్ని చుట్టుపక్కల ఉన్న యువకులు గుర్తించారు. నిందులను పట్టు కొనేందుకు ప్రయత్నించారు.అయినప్పటికీ ఫలితంగా లేకుండా పోయింది. నారాయణ భర్త గతంలో మృతిచెందాడు. ఆమెకు ఇద్దరు కుమారు ఉండగా వారు బిలాయిలో ఉంటున్నారు. కుమార్తె ఓబులమ్మ పక్క వీధిలోనే ఉంటుంది. నారాయణమ్మ సాయంత్రం సమయంలో కుమార్తె వద్దకు వెళ్లి ఆరున్న గంటల సమయంలోనే ఇంటికి చేరుకుంది. హత్య గురించి సమాచారం అందుకునన పోలీసులు రంగంలో దిగి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అడిషనల్ ఎస్‌పి శ్రీధర్ రావు, ఒంగోలు డిఎస్‌పి నాగరాజు , సిఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఇరుగుపొరుగు వారు నుంచి విరాలు సేకరించారు.. క్లూస్ టీమ్ బృందం ఘటనా స్థలంలో వేలిముద్రాలు సేకరించారు.

రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా

- పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలి
- ఫేక్ లోన్ యాప్‌లపై అవగాహన కల్పించాలి

ఎస్‌పి మల్లిక గర్గ్


రికార్డులు పరిశీలిస్తున్న ఎస్‌పి మల్లిక గర్గ్

ప్రజాశక్తి-మార్కాపురం

రౌడీషీటర్ల కదలికలపై నిత్యం నిఘా ఉంచాలని ఎస్‌పి మల్లిక గర్గ్ తెలిపారు. వార్షిక తనిఖీలో భాగంగా మార్కాపురం పట్టణ పోలీస్ స్టేషన్‌ను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలన్నారు. బలహీనులపై దౌర్జన్యానికి పాల్పడే వారిని ఉపేక్షించొద్దన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించేందుకు పోలీస్ అధికారులు కృషి చేయాలన్నారు. నేరాలు మరింతగా తగ్గించేలా పోలీసు వ్యవస్థ పనిచేయాలన్నారు. అనంతరం పెండింగ్ కేసులపై ఎస్‌పి ఆరా తీశారు. ఆ కేసుల గురించి పోలీస్ అధికారులతో చర్చించారు. అక్కడే ఉన్న మహిళా పోలీసులతో కొద్దిసేపు మాట్లాడారు. విధులు ఎలా నిర్వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. దిశ యాప్‌లను డౌన్‌లోడ్ చేయించాలన్నారు. ఇటీవల కాలంలో ఫేక్ లోన్ల యాప్‌లతో ప్రజలు మోసపోతున్నారన్నారు. మోసపూరిత యాప్‌లపై ప్రజలకు అవగాహన . సైబర్ నేరాల నియంత్రణకు దృష్టి సారించాల న్నారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణ లోని ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్‌ను పరిశీ లించారు. అదేవిధంగా రిసెప్షన్ సెంటర్, ఉమెన్ హెల్ప్ డెస్క్, క్రైమ్ మ్యాప్ లను పరిశీలించారు. ఫ్యామిలీ కౌన్సిలింగ్ సభ్యులతో మాట్లాడారు. సాధ్యమైనంత వరకుకౌన్సిలింగ్ ద్వారా ఫ్యామిలీ సఖ్యత కుదిరేలా వ్యవహరించాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్ర మంలో మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్, సిఐ ఎం. భీమానాయక్, పట్టణ ఎస్ఐలు శశికుమార్, ఎం.సువర్ణ, మార్కాపురం రూరల్ ఎస్ఐ సుమన్, ఎస్‌పి సిసి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ సమస్యకు పరిష్కారం : బాలినేని


శంకుస్థాపనలో ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ఒంగోలు నగరంలో ఎక్కడికి వెళ్లినా ప్రజలు ప్రధానంగా డ్రెయినేజీ సమస్యను తమ దృష్టికి తీసుకు వస్తున్నారని, డ్రెయినేజీ సమస్యకు ప్రాధాన్యత క్రమంలో పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ.1కోటి వ్యయంతో నాలుగో డివిజన్ బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్ నుంచి పోతురాజు కాలువ వరకూ నిర్మించతలపెట్టిన స్ట్రామ్ వాటర్ డ్రెయినేజీకి గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలినేని మాట్లాడుతూ గత పాలకులు రోడ్లు మీద రోడ్లు వేశారే తప్పా డ్రెయినేజీ నిర్మాణాల గురించి పట్టించుకోలేదన్నారు. తాము నగరంలో డ్రెయినేజీ సమస్యపై దృష్టి సారించామని తెలిపారు. త్వరలోనే నగరంలో మంచి డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ ఎం. వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె.మాల్యాద్రి, స్థానిక కార్పొరేటర్ షేక్ నూర్జహాన్, హజ్‌కమిటీ డైరెక్టర్ బాషా, మైనార్టీ కార్పొరేషన్ డైరెక్టర్ మాబు, జలీల్, కాలేషా, సాధిక్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

26వ డివిజన్‌లో 'గడపగడపకూ'

26వ డివిజన్ గాంధీరోడ్డు సచివాలయ పరిధిలోని గాంధీరోడ్డు పరిసర ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఇంటింటికీ తిరిగి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలు విడుదల

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ డిగ్రీ 2వ సంవత్సరం 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలు గురువారం విడుదల అయ్యాయి. ఈ ఫలితాలలో జిల్లాలోని పలు ప్రైవేట్ విద్యా సంస్థల విద్యార్థులు అత్యధిక మార్కులు, ర్యాంకులు సాధించారు.

శ్రీ సరస్వతీ విద్యార్థుల జయకేతనం

4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో శ్రీ సరస్వతీ డిగ్రీ కళాశాల విద్యార్థులు జయకేతనం ఎగురవేశారు. బిఎస్‌సి ఎంబిసి గ్రూపులో షేక్ ప్రత్యూష 900/ 797, జి. శ్రీ మాధురి 789 మార్కులు సాధించారు. బిఎ హెచ్ఇపి విభాగంలో జిర్రా కపాకర్ 700/481 , యాదాల చిన రాయుడు 600/469 సాధించారు. బికాం కంప్యూటర్స్‌లో పఠాన్ షబ్బ 700/651, షేక్ ఉజ్మా ఫర్దోజ్ 606 మార్కులు సాధించారు. బిఎస్‌సి ఎంఎస్‌సిఎస్‌లో శ్యామల నాగలక్ష్మి 800/756 మార్కులు, బచ్చల ప్రియాంక 743 మార్కులు సాధించారు. బిసిఎ విభాగంలో కొప్పర్తి మమత 900/836 మార్కులు, గారపాటి దివ్య జ్యోతి 785 మార్కులు సాధించారు. బిబిఎలో కుంచాల అనూష 600/527 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ రమణారెడ్డి, డైరెక్టర్స్ గణేష్ రెడ్డి, గంగా శంకర్ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సురేష్, ప్రిన్సిపల్ శ్రీనివాసరావు అభినందించారు.


జ్ఞానవి


అనూషా

శ్రీ హరిణి విద్యార్థులప్రభంజనం

డిగ్రీ 4వ సెమిస్టర్ ఫలితాలలో ఒంగోలు శ్రీహర్షిణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించారు. బిఎస్‌సి (ఎంపిఎస్‌ఎ) విభాగంలో కె. జాహ్నవి 800/ 773, బి. వెంకటరమ764, వి.హర్షిత 753 మార్కులు సాధించారు. బిఎస్‌సి (ఎంఎ సిఎస్) విభాగంలో బి. వంశీ 800/ 755. బి. మహేష్ 748, చాందిని 746 మార్కులు సాధించారు. బిఎస్‌సి (యం.సి.సి.ఎస్) విభాగంలో బి. మనీష 800/754, టి. కళ్యాణి 748. భూషణ్ కుమార్ 743 మార్కులు సాధించారు. బిఎస్‌సి (బి.జెడ్.సి) విభాగంలో బి. మెర్సీ మాధురి 900/852, బి. ఖాజామస్తాన్, బి. అమూల్యా నిస్సీ 811 మార్కులు సాధించారు. బిఎస్‌పి (మైక్రోబయాలజీ) విభాగంలో బి. నవ్యమనోజ 900/860. జాహ్నవి 857. ఐశ్వర్య 854 మార్కులు సాధించారు. బిఎ విభాగంలో పి.ముఖేష్ 600/534. ఎస్.కతి 523, పి.సుభాషిణి 521 మార్కులు సాధించారు. బిబిఎ విభాగంలో పి. సాయిశ్రావ్య 600/520, ప్రసన్న 515. గాయత్రి 511 మార్కులుసాధించారు. బికాం కంప్యూటర్స్ విభాగంలో పి. అనూష 700/628, అమత 608, సౌమ్య 602 మార్కులు సాధించారు బిసిఎ విభాగంలో పి. శిరీష 900/823, బాలు 819. ఇ.కష్ణాంజలి 807 మార్కులు సాధించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను కళాశాల డైరెక్టర్ గోరంట్ల రవికుమార్, సెక్రటరీ, కరస్పాండెంట్ గోరంట్ల కవిత, ప్రిన్సిపల్ డి. ఆంజనేయులు, పీజీ కో ఆర్డినేటర్ పి. శ్రీనివాసులరెడ్డి అధ్యాపక మరియు అధ్యాపకేతర అభినందించారు.

తర్లుపాడు తహశీల్దారు సస్పెన్షన్

ఉత్తర్వులు జారీ చేసిన కలెక్టర్

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

విధుల్లో నిర్లక్ష్యం వహించిన తర్లుపాడు తహశీల్దారు పివి.కష్ణారెడ్డిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఈనెల 15న మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ నిర్వహించిన టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. తర్లుపాడు మండలంలో రెవెన్యూ అంశాలైన స్పందన అర్జీలు, మ్యుటేషన్ కరెక్షన్స్, నీటి పన్ను వసూళ్ళు, 22(ఏ) మోడిఫికేషన్, మీసేవ, ఒటిఎస్ పెండింగ్‌లో ఉండటంతో తహశీల్దారుపై సబ్ కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తహశీల్దారు పివి. కృష్ణారెడ్డి బాధ్యతా రాహిత్యంతో సబ్ కలెక్టర్ తో వాదనకు దిగారు. తర్లుపాడు తహశీల్దారు బాధ్యతలు విస్మరించారని, ప్రజలు సేవలు అందించటంలో విఫలమవుతున్నారని ఆయనపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని కోరుతూ మార్కాపురం సబ్ కలెక్టర్ సేతు మాధవన్ కలెక్టర్‌రు నివేదిక అందించారు. అందులో భాగంగా కలెక్టర్ దినేష్ కుమార్ తహశీల్దారు కృష్ణారెడ్డిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

సత్తా చాటిన శ్రీసాధన విద్యార్థులు


కౌసల్య


వీరవెంకటశైలజ

ప్రజాశక్తి-మార్కాపురం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం బుధవారం రాత్రి విడుదల చేసిన డిగ్రీ 4వ సెమిస్టర్ పరీక్షా ఫలితాల్లో స్థానిక శ్రీసాధన డిగ్రీ కళాశాల విద్యార్థులు 92 శాతం సగటు ఉత్తీర్ణతతో అద్భుత ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ తెలిపారు. బిఎస్‌సి బిజడ్‌సి విభాగంలో శ్రీరామిశెట్టి కౌసల్య 900/879 మార్కులు సాధించి 98 శాతం మార్కులతో అగ్రస్థానంలో నిలిచినట్లు తెలిపారు. బిఎస్‌సి ఎంపిసిఎస్ విభాగంలో గాలి వీరవెంకటశైలజ 800/768 మార్కులు, బిఎస్‌సి ఎంపిసి విభాగంలో బండారి ఫర్ఖందా తహూర్ 762 మార్కులు, గాయం కాశిరెడ్డి 761 మార్కులు, బిఎస్‌సి ఎంపిసి విభాగంలో బండారి మనోజ్‌కుమార్ 703 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ మధుసూదన్ తెలిపారు. బికాం కంప్యూటర్ విభాగంలో ఓర్సు సాగర్‌కుమార్ 700/565 మార్కులు, గొట్టిముక్కల సుమతి 562 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. బికాం జనరల్ విభాగంలో శ్రీపతి భరద్వాజ 600/456, షేక్ సుహైల్‌మహమద్ 451 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. గణితంలో 16 మంది, ఫిజిక్స్‌లో నలుగురు, బోటనీ, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్‌లో ఒక్కొక్కరు చొప్పున నూరు శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. 158 మంది 90 శాతానికి పైన మార్కులు సాధించారన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి. రాజగోపాల్‌రెడ్డి, డైరెక్టర్లు విఆర్‌కె.ప్రసాద్, ఎంవి.కృష్ణారెడ్డి, డాక్టర్ వెన్నా కృష్ణారెడ్డి, జిఎల్. రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపల్ పి.శ్రీధర్‌కుమార్, ప్లేస్‌మెంట్ సెల్, సాక్, అకడమిక్ కో ఆర్డినేటర్లు కె.పవన్‌కుమార్, డాక్టర్ ఎం.శేషుకుమార్, డాక్టర్ పి. రామకృష్ణప్రసాద్ అభినందించారు.